




షణ్ముఖ SHANMUKHAVELUGU

# వెలుగు

RNI : APTEL / 2023 / 89152

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక








సంపుటి : 2 సంచిక : 207 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 22 జూన్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 207 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 22 June 2025 PAGES : 8 PRICE : 3/-


# యోగాంధ్ర ద్వారా చరిత్ర సృష్టించాం





(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 21)

విశాఖలో యోగాంధ్ర నిర్వహించే అవకాశం ఇచ్చిన ప్రధాని మోదీకి ఏపీ సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమం విజయవంతమైంది. ఈ నేపథ్యంలో చంద్రబాబు మీడియాతో మాట్లాడారు."యోగాంధ్ర ద్వారా చరిత్ర సృష్టించాం. ఈ కార్యక్రమానికి ప్రకృతి, వరుణ దేవుడు కరుణించాడు. యోగాంధ్రలో పాల్గొనేందుకు దాదాపు 3.3 లక్షల మంది వచ్చారు. తొలిసారి రెండు గిన్నిస్ రికార్డులు సృష్టించాం. రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కోసం 2.45 కోట్ల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 25 లక్షల మందికి సర్టిఫికెట్లు ఇవ్వాలని అనుకుంటే.. ఇప్పుడు 1.80 కోట్ల మందికి సరిఫికెట్లు ఇవ్వాల్సి వస్తోంది. ప్రపంచవ్యాప్తంగా యోగాను ప్రధాని మోదీ ప్రమోట్ చేశారు. హుద్‌హుద్ సమయంలో మా కృషిని విశాఖ ప్రజలు గుర్తుపెట్టుకున్నారు"

"ఆరోగ్య రంగానికి రూ.18 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ పథకానికే రూ.5 వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం. ఏఐ ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు తీసుకురాబోతున్నాం. అభివృద్ధి వికేంద్రీకరణే మా లక్ష్యం. ఉమ్మడి విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి జిల్లాలకు ఎకనమిక్ కారిడార్ తీసుకొస్తాం. తిరుపతి కేంద్రంగా రాయలసీమ ఎకనమిక్ కారిడార్, అమరావతి కేంద్రంగా మరో ఎకనమిక్ కారిడార్ తీసుకొస్తాం. ఏడాది పాలనలో 5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు సృష్టించాం. 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామనే హామీకి అనుగుణంగా పని చేస్తున్నాం" "యోగా నేచురోపతి, ఆయుర్వేదం మన వారసత్వ సంపద. ఈ సంపదను ప్రధాని మోదీ వెలికితీశారు. ప్రజలు ఆర్గానిక్ వైపు వెళ్తే.. ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం లేదు" అని చంద్రబాబు తెలిపారు. 11వ అంతర్జాతీయ యోగా డే నిర్వహణపై ప్రత్యేక డిక్లరేషన్ ప్రకటిస్తామని చంద్రబాబు వెల్లడించారు. గేమ్ ఛేంజర్‌గా నిలిచిన ఈ వేడుకకు ఓ లాజికల్ ముగింపు ఇస్తామన్నారు. -మిగతా 2లో

## ఆ నీళ్లను మళ్లిస్తాం.. పాక్ గొంతు ఎండాల్సిందే : అమిత్ షా



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 21)

సింధూ నదీ జలాల ఒప్పందాన్ని పునరుద్ధరించే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. ఈ ఒప్పందం నిబంధనలను పాకిస్థాన్‌ఉల్లంఘించిందని ఆయన మండిపడ్డారు. ఇన్నాళ్లు దాయాది అన్యాయంగా నీళ్లు అందుకుందని, ఇకపై నీటి కొరతతో అల్లాడిపోవాల్సిందేనని దుయ్యబట్టారు.

ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా ఈ ఒప్పందం నిలిపివేత గురించి ప్రస్తావించారు. "అంతర్జాతీయ ఒప్పందాలను ఏకపక్షంగా రద్దు చేయలేం. కానీ, సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసే హక్కు భారత్‌కు ఉంది. అదే చేశాం. ఈ ఒప్పందం పీఠికలో రెండు దేశాలు శాంతి, పురోగతి సాధించాలనే విషయాన్ని పొందుపరిచారు. కానీ, ఒకసారి దీన్ని ఉల్లంఘిస్తే రక్షించడానికి ఇంకేమీ ఉండదు" అని కేంద్ర మంత్రి గుర్తు చేశారు. "భారత్‌కు హక్కుగా లభించిన నీటిని సమర్థంగా వినియోగిస్తాం. కెనాల్‌ను నిర్మించి పాకిస్థాన్‌కు వెళ్లే నీటిని రాజస్థాన్‌కు మళ్లిస్తాం. ఇన్నాళ్లు పాక్ అన్యాయంగా నీటిని అందుకుంది. ఇకపై ఆ దేశం గొంతు ఎండాల్సిందే" అని అమిత్ షా దుయ్యబట్టారు. 1960ల్లో భారత్, పాక్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అయితే, పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో దీని అమలును భారత్ నిలిపివేసింది. ఇది దాయాదికి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఈ ఒప్పందం నిలిపివేత పాకిస్థాన్‌ను ఎండబెట్టే అవకాశాలున్నాయి. ఆ దేశంలో నీటి సరఫరా అత్యధికంగా సింధూ జలాలపైనే ఆధారపడింది. అక్కడ వ్యవసాయానికి వాడే నీటిలో 80శాతం ఈ ఒప్పందం -మిగతా 2లో

## ప్రపంచ యోగా దినోత్సవం భారతావనికి దక్కిన గౌరవం

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 21)

ప్రపంచ యోగా దినోత్సవం భారతావనికి దక్కిన గొప్ప గౌరవమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. విశాఖలో ఏర్పాటు చేసిన యోగాంధ్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "మోదీ సమక్షంలో చంద్రబాబు కృషితో ప్రపంచ రికార్డు సాధించబోతున్నాం. యోగా విశిష్ఠతను రుగ్వేదం చెబితే.. దాన్ని మోదీ విశ్వవ్యాప్తం చేశారు.భారతీయ సనాతన ధర్మం విశిష్ఠతను యోగా ద్వారా ప్రపంచానికి తెలిపిన ఘనత మోదీదే. యోగా సాధకులు ఎంతటి దృఢ చిత్తంతో ఉంటారనేదానికి.. ఒత్తిడిని జయించి సంకల్ప సాధకులుగా ఎలా నిలబడతారనేదానికి మోదీ నిలువెత్తు ఉదాహరణ. 'వన్ ఎర్త్.. వన్ హెల్త్' థీమ్‌ను విశాఖ వేదిక నుంచి ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలి" అని పవన్ తెలిపారు.



## ప్రధానికి గిన్నిస్ రికార్డు కానుక ఇవ్వాలని యోగాంధ్ర నిర్వహించాం

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 21)

విశాఖలో యోగాంధ్ర నిర్వహణపై మంత్రి నారా లోకేశ్‌సంతోషం వ్యక్తం చేశారు. ఆంధ్రుల కోరికలను ప్రధాని నెరవేరుస్తున్నారని.. ఆయనకు గిన్నిస్ రికార్డు కానుక ఇవ్వాలని యోగాంధ్ర నిర్వహించినట్లు తెలిపారు."ఆశించిన దానికంటే ఎక్కువ మంది యోగాంధ్రకు వచ్చారు. ప్రజల్లో వచ్చిన చైతన్యం వల్లే యోగాంధ్ర విజయవంతం అయ్యింది. ప్రధాని పిలుపు మేరకు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఏర్పాట్లన్నీ పకడ్బందీగా చేయడం వల్లే.. ఈ కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. ప్రధాని వ్యాఖ్యలు నాపై మరింత బాధ్యతలను పెంచాయి. యోగాంధ్ర కార్యక్రమం ఆంధ్రుల విజయం" అని లోకేశ్ పేర్కొన్నారు."పరిపాలన సౌలభ్యం కోసం రాజధానిగా అమరావతిని ఏర్పాటు చేశాం. అన్ని ప్రాంతాలకు అభివృద్ధిని వికేంద్రీకరిస్తాం.



## ఇజ్రాయెల్‌కు అంత సామర్థ్యం లేదు.. ట్రంప్ కీలక వ్యాఖ్యలు

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 21)

ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య పరస్పర దాడులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టెల్‌అవీవ్‌ను ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ సాయం లేకుండా ఫోర్డ్‌లోని భూగర్భ అణుకేంద్రాన్ని నాశనం చేసే సామర్థ్యం ఇజ్రాయెల్‌కు లేదన్నారు. శుక్రవారం (స్థానిక కాలమానం ప్రకారం) -మిగతా 2లో



## భూ సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా 8.58లక్షల దరఖాస్తులు

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 21)

భారాస ప్రభుత్వ హయాంలో భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసే పనిలో ఉన్నట్టు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రెవెన్యూ సదస్సులు ముగిసిన సందర్భంగా ఇవాళ అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ఏప్రిల్ 14న భూ భారతి చట్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారని, దశలవారీగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చినట్టు పేర్కొన్నారు. మొదటి విడత ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో, రెండో విడతలో మే 5 నుంచి 28 వరకు 28 మండలాల్లో, మూడో విడతలో ఈనెల 3 నుంచి 20 వరకు మూడో విడతలో సదస్సులు నిర్వహించినట్లు వివరించారు. ఈ మూడు విడతల్లో రాష్ట్ర వ్యాప్తంగా 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించగా 8.58 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి తెలిపారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67వేలు, భద్రాద్రి కొత్తగూడెంలో 61వేలు, వరంగల్‌లో 54 వేలు, జయశంకర్ భూపాలపల్లిలో 48వేలు, నల్గొండలో 42 వేల దరఖాస్తులు -మిగతా 2లో



## 'యోగాంధ్ర' విజయవంతానికి చంద్రబాబు, లోకేశ్ తీవ్రంగా శ్రమించారు

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 21)

రాష్ట్రవ్యాప్తంగా 'యోగాంధ్ర' కార్యక్రమం విజయవంతం కావడం పట్ల ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సంతోషం వ్యక్తం చేశారు. యోగాంధ్రను ఇంతటి విజయవంతం చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ అందించిన సహకారం, వారి కృషి ఎనలేనిదని మంత్రి కొనియా డారు. ఈ కార్యక్రమ నిర్వహణలో పాలుపంచుకున్న రాష్ట్ర ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వ అధికారులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

విశాఖపట్నం వేదికగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం ఒక అరుదైన రికార్డును -మిగతా 2లో



## యోగా దినోత్సవం సందర్భంగా జగన్ సందేశం

దేశ వ్యాప్తంగా ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

ప్రశాంతతను పెంపొందించడానికి యోగా ఉపయోగపడుతుందన్న జగన్

2



## భారత్-పాక్ యుద్ధంలో మధ్యవర్తిత్వంపై ట్రంప్ వ్యాఖ్యలు.. స్పందించిన మాజీ ఆర్మీ చీఫ్

ట్రంప్ యుద్ధం ఆపారన్న దాంట్లో నిజం లేదన్న జనరల్ మాలిక్

ఇరాన్-ఇజ్రాయెల్ ఘర్షణ పెరిగితే భారత్‌పై తీవ్ర ప్రభావం ఉంటుందని వెల్లడి

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 21)

భారత్, పాకిస్థాన్ మధ్య తాను యుద్ధాన్ని నివారించానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న ప్రకటనలను మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ వి.పి. మాలిక్ ఖండించారు. అమెరికా ఒక ప్రపంచ శక్తి అని, ప్రపంచవ్యాప్తంగా తన ప్రయోజనాలను కాపాడుకోవడానికి ప్రతీ సంఘర్షణను నిశితంగా పరిశీలిస్తుందని ఆయన అన్నారు. 1998లో భారత్, పాక్ అణుశక్తి దేశాలుగా మారినప్పటి నుంచి దక్షిణ ఆసియాలోని పరిస్థితులను అమెరికా మరింత నిశితంగా గమనిస్తోందని తెలిపారు. కార్గిల్ యుద్ధ సమయంలో, ఆపరేషన్ పరాక్రమ్, ముంబై 26/11 దాడుల సమయంలో కూడా యుద్ధాన్ని ఆపడానికి లేదా నివారించడానికి అమెరికా ఇరు దేశాలతో -మిగతా 2లో



## ఆరోగ్య సాధకం యోగ శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 21)

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక మినీ స్టేడియంలో ఏర్పాటైన యోగ కార్యక్రమంలో సి ఎస్ ఆర్ శర్మ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఆంగ్ల అధ్యాపకురాలు గాయత్రి విద్యార్థుల బృందానికి నాయకత్వం వహించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న కళాశాల విద్యార్థులను శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు. శారీరక మానసిక ఆరోగ్యం పదిలంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు యోగాభ్యాసం చేయడం అలవాటు చేసుకోవాలని కోరారు.

## జీజీహెచ్ సూపరింటెండెట్‌గా డాక్టర్ ఎస్ మాణిక్యరావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 21)

జిజిహెచ్ సూపరింటెండెట్‌గా డాక్టర్ ఎస్ మాణిక్యరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతపురం మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న మానిఖ్యరావు ప్రభుత్వ ఆదేశాల మేరకు బదిలీ పై వచ్చారు. ప్రస్తుత సూపరింటిండెంట్ డాక్టర్ తిరుపతి రెడ్డి నుంచి ఆయన బాధ్యత లు స్వీకరించారు. సూపరింటిండెంట్‌ను అడ్మినిస్ట్రేటర్ కె అద్దయ్య, డిప్యూటీ సూపరింటిండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, సీఎస్‌ఆర్‌ఎం డాక్టర్ మాధవీలత, డాక్టర్ చెంచయ్య, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.

## త్రిగుణాత్మకమైన వికాసాన్ని కలుగజేసే యోగాను అభ్యసిద్దాం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 21)

ఆత్మ, మనసు, దేహాలను అనుసంధానం చేసి త్రిగుణాత్మకమైన వికాసాన్ని కలుగజేసే యోగాను అభ్యసిద్దాం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సూచనల మేరకు స్థానిక 35వ డివిజన్లో ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఉమామహేశ్వర కాలేజీ గ్రౌండ్స్‌లో యోగా డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగినేని రామారావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామరాజు గడ్డ కుసుంకుమారి, మల్లిపెద్ది నాగేశ్వరావు, 35 వ డివిజన్ సచివాలయం సిబ్బంది మౌనిక, రజిని, రియాజ్, స్థానికులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర ద్వారా చరిత్ర సృష్టించాం

























మొదటి పేజీ తరువాయి

## ఆ నీళ్లను మళ్లిస్తాం.. పాక్ గొంతు ఎండాల్సిందే : అమిత్ షా

కింద లభించేదే. పాకిస్థాన్ జీడీపీలో 25శాతం ఈ నదుల నుంచే లభిస్తోందంటే.. భారత నిర్ణయం ఆ దేశాన్ని భవిష్యత్తులో ఎలా ప్రభావితం చేయనుందో అర్థం చేసుకోవచ్చు..!

మహిళా రిజర్వేషన్లతోనే 2029 ఎన్నికలు..

ఈసందర్భంగా నియోజకవర్గాల పునర్విభజన, చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు తదితర అంశాలపై అమిత్ షా స్పందించారు. "నియోజకవర్గాల పునర్విభజనపై ఫిర్యాదు చేసేందుకు ఎవరి వద్దా ఎలాంటి కారణాలు లేవు. అన్ని అంశాలను సమతుల్యంగా పరిగణనలోకి తీసుకునే దాన్ని చేపట్టబోతున్నాం. ఎవరూ అసంతృప్తికి గురికారు. 2026లో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందునే డీఎంకే.. ఈ అంశాన్ని వ్యతిరేకిస్తోంది" అని హోంమంత్రి అన్నారు. ఇక, 2029లో జరిగే లోక్‌సభ ఎన్నికలు మహిళా రిజర్వేషన్లతోనే నిర్వహిస్తామని తెలిపారు. లోక్‌సభ, రాష్ట్రాల శాసన సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే.

## ఇజ్రాయెల్‌కు అంత సామర్థ్యం లేదు.. ట్రంప్ కీలక వ్యాఖ్యలు

న్యూజెర్సీలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్ ఇప్పటివరకు జరిపిన దాడుల్లో గణనీయమైన ప్రయోజనాలు సాధించిందని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, అమెరికా సాయం లేకుండా ఇరాన్‌కు చెందిన ఫోర్డ్ భూగర్భ అణుకేంద్రాన్ని నాశనం చేసే సామర్థ్యం టెల్‌అవీవ్‌కు లేదన్నారు. ఒకవేళ వారు దాడులు చేసినా అది పెద్ద ప్రభావం చూపించవన్నారు. వారికి ఆ సామర్థ్యం లేదన్నారు. ఈసందర్భంగా తాను దౌత్యానికి కట్టుబడి ఉన్నానని చెప్పిన ఆయన.. సైనిక కార్యకలాపాలను ఆపేయాలని ఇజ్రాయెల్‌ను ఒప్పించడం ప్రస్తుతానికి అసంభవమన్నారు. ఎవరైనా గెలుస్తుంటే ఇలాంటి అభ్యర్థనలు చేయడం కష్టమని తాను భావిస్తున్నట్లు తెలిపారు.

ఈ క్రమంలో యుద్ధంలో టెల్‌అవీవ్ అద్భుతమైన దాడులు చేస్తుండగా.. టెహ్రాన్‌వి పేలవంగా ఉన్నాయన్నారు. ఇదిలాఉండగా.. ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య మధ్యవర్తిత్వం వహించడానికి యూరోపియన్ దేశాలు చేస్తున్న ప్రయత్నాలను ట్రంప్ తోసిపుచ్చారు. వారు సాయం చేయలేరని వ్యాఖ్యానించారు. ఇరాన్ యూరప్‌తో కాకుండా అమెరికాతో చర్చలు జరపాలనుకుంటున్నారని వెల్లడించారు.

## భూ సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా 8.58లక్షల దరఖాస్తులు

వచ్చినట్లు పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులకు ముందురోజే ఆయా గ్రామాల్లో రైతులకు ఉచితంగా దరఖాస్తులు ఇచ్చామని, ఎమ్మార్వోల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వచ్చి ఎలాంటి రుసుము లేకుండా దరఖాస్తులను స్వీకరించారని వివరించారు. స్వీకరించిన వాటికి రశీదులు అందజేయడం జరిగిందని, వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. మిగిలిన వాటిని కూడా త్వరితగతిన ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

## 'యోగాంధ్ర' విజయవంతానికి చంద్రబాబు, లోకేశ్ తీవ్రంగా శ్రమించారు

నెలకొల్పిందని మంత్రి ప్రశంసించారు. ఈ కార్యక్రమంతో యావత్ ప్రపంచం ఒక్కసారిగా ఆంధ్రప్రదేశ్ వైపు దృష్టి సారించిందని ఆయన పేర్కొన్నారు. కేవలం విశాఖపట్నంలోనే కాకుండా, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ ప్రజలు ఉత్సాహంగా యోగాసనాల్లో పాలుపంచుకున్నారని మంత్రి తెలిపారు. దాదాపు రెండు కోట్లకు పైగా ప్రజలు యోగాంధ్రలో పాల్గొని ఒక చారిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించారని ఆయన వివరించారు. ఈ అపూర్వ స్పందన యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తోందని అనగాని సత్యప్రసాద్ అన్నారు.

## యోగా దినోత్సవం సందర్భంగా జగన్ సందేశం

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 21)

యోగాను జీవితంలో ఒక భాగం చేసుకుందామని పిలుపుఅంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. కోట్లాది మంది ప్రజలు యోగా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా వైసీపీ అధినేత జగన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... ప్రశాంతతను పెంపొందించడానికి యోగా ఎంతగానో సహాయపడుతుందని చెప్పారు. యోగా మన శరీరం, ఆత్మ రెండింటిపై పని చేస్తుందని తెలిపారు. అలాంటి యోగాను మన జీవితంలో ఒక భాగంగా చేసుకుందామని పిలుపునిచ్చారు. ప్రతిరోజు కాసేపు యోగా చేద్దామని సూచించారు.

## భారత్-పాక్ యుద్ధంలో మధ్యవర్తిత్వంపై ట్రంప్ వ్యాఖ్యలు.. స్పందించిన మాజీ ఆర్మీ చీఫ్

దౌత్యపరమైన చర్చలు జరిపిందని జనరల్ మాలిక్ గుర్తుచేశారు. కార్గిల్ యుద్ధం అప్పుడు పాకిస్థాన్ ప్రధాని వాషింగ్టన్ వెళ్లినప్పుడు, అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ నియంత్రణ రేఖకు ఇవతల ఉన్న పాక్ సైన్యాన్ని ఉపసంహరించుకోవాలని ఒత్తిడి తెచ్చారని, పాకిస్థాన్ దానికి అంగీకరించిందని ఆయన వివరించారు.

అయితే, ప్రతీసారి భారత్ తన రాజకీయ లక్ష్యాలను అనుసరించిందని, లక్ష్యం నెరవేరిన తర్వాతే పాకిస్థాన్ ప్రత్యక్ష కాల్పుల విరమణ అభ్యర్థనను అంగీకరించిందని స్పష్టం చేశారు. 1971 నుంచి భారత్ ఎప్పుడూ బయటి మధ్యవర్తిత్వాన్ని అంగీకరించలేదని, ట్రంప్ వ్యాఖ్యలు అవాస్తవమని జనరల్ మాలిక్ తెలిపారు. ఈ విషయాన్ని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఇప్పటికే స్పష్టం చేశారని, ఆయన ప్రకటననే తాను నమ్ముతానని అన్నారు.

పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌తో ట్రంప్ భేటీ కావడంపై స్పందిస్తూ, ఇరాన్-ఇజ్రాయెల్ వివాదంలో అమెరికా ప్రయోజనాలు, ఇరాన్, చైనాలతో వ్యవహరించడంలో పాకిస్థాన్‌ను తమవైపు ఉంచుకోవాలనే ఉద్దేశం, ట్రంప్ వ్యక్తిగత ప్రయోజనాలు దీని వెనుక ఉండవచ్చుని జనరల్ మాలిక్ అభిప్రాయపడ్డారు. ఈ భేటీ భారత్-అమెరికా మధ్య భద్రతా సంబంధిత అంశాలపై విశ్వాస లోపాన్ని పెంచిందన్నారు. పాకిస్థాన్ ప్రస్తుత రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితులు, బలూచిస్థాన్, కేపీకే, ఇప్పుడు ఆపరేషన్ సింధూర్‌తో పాక్ ఆర్మీ నాయకత్వం ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో అక్కడ సైనిక తిరుగుబాటును తోసిపుచ్చలేమని ఆయన వ్యాఖ్యానించారు.

ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు ప్రమాదకరమని, అమెరికా జోక్యం చేసుకుంటే పరిస్థితి మరింత తీవ్రమవుతుందని జనరల్ మాలిక్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘర్షణ సుదీర్ఘకాలం కొనసాగితే పశ్చిమాసియాలోని ప్రవాస భారతీయులపై, మన ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా ఇంధన అవసరాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని హెచ్చరించారు.

ఇలాంటి పరిస్థితుల్లో భారత్ జాతీయ ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, దౌత్యపరంగా ఎవరి పక్షం వహించకుండా పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేయాలని సూచించారు. ఏ సంక్షోభంలోనైనా సవాళ్లతో పాటు అవకాశాలు కూడా ఉంటాయని, జాతీయ భద్రత, ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మధ్యవర్తిత్వం వహించడానికి వెనుకాడాల్సిన అవసరం లేదని జనరల్ మాలిక్ పేర్కొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# బ్లాక్ బర్లీ పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రచారం చేయాలి

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూన్ 21)

బ్లాక్ బర్లీ పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుపై మార్క్ ఫెడ్, వ్యవసాయశాఖ అధికారులు, ఎంపీడీవోలు మండల స్థాయి అధికారులతో శనివారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ వీక్షణ సమావేశం నిర్వహించారు. రైతుల నుంచి ప్రతి ఆకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందనే విషయాన్ని రైతులకు తెలియపరచాలని కలెక్టర్ అన్నారు. సీఎం యాప్ లో రైతుల పేర్ల నమోదు వేగంగా చేపట్టాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 1,961 మంది రైతుల వివరాలను సీఎం యాప్ లో పొందుపరిచినట్లు తెలిపారు. ప్రభుత్వం ఉద్రించిన కరపత్రాలను రైతుల ఇళ్లకు వెళ్లి అందించాలన్నారు. హెచ్ డి ఆర్, హెచ్ డి ఎం నాణ్యమైనది, మద్యస్థమైన రకాల బ్లాక్ బర్లీ పొగాకును ఒకే రకం క్రిందకు చేర్చి కేజీ ధర రూ.120లు ఇస్తున్నామన్నారు. నాణ్యత తక్కువగా ఉన్న హెచ్ డి ఎక్స్ రకం బ్లాక్ బర్లీ పొగాకును రూ.60లతో కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు. ఒక్కొక్క కొనుగోలు కేంద్రంలో ప్రతిరోజు 50 టన్నులు పొగాకు పంట కొనుగోలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గడిచిన రెండు రోజుల్లో రూ.20 లక్షలు విలువైన 201 క్వింటాళ్ల పొగాకును కొనుగోలు చేశామన్నారు. ప్రస్తుతం ఏడు కొనుగోలు కేంద్రాలు కొనసాగుతున్నాయన్నారు. కొనుగోలు ప్రక్రియ మూడు నెలల పాటు కొనసాగుతుందని ఆయన వివరించారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు, రైతుల పేర్ల నమోదులో అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. కంట్రోల్ రూమ్ పనితీరుపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలలో టామ్ టామ్ నిర్వహించాలన్నారు. రైతుల పేర్లు నమోదు కాగానే వారి ఫోన్ లకు ఎస్ఎంఎస్ ద్వారా వివరాలు వస్తాయని, వాటిని కచ్చితంగా అనుసరించాలనే విషయాన్ని వారికి తెలియపరచాలన్నారు. పంటను కొనుగోలు కేంద్రానికి ఎప్పుడు తీసుకురావాలి, ఎంత మోతాదులో తెచ్చుకోవాలి అనే విషయాలు ముందస్తుగా ఫోన్ కి (తరువాయి 4లో...)

# పొగాకు రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జూన్ 21)

పొగాకు రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. శనివారం పర్చూరు "వేర్ హౌస్ గౌడన్ "లో బ్లాక్ బర్లీ పొగాకు రెండవ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలులో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు చెప్పారు. అనంతరం పర్చూరు మండలం నాగులపాలెం గ్రామంలో రైతులు నిల్వ వుంచిన పొగాకు బేళ్లలను పరిశీలించారు. నాగులపాలెలో మహిళ రైతు పద్మావతి వివరాలను స్వయంగా సీఎం యాప్ లో కలెక్టర్ నమోదు చేశారు. అనంతరం చీరాల స్టేట్ వెర్ హౌస్ గౌడన్ లో పొగాకు కొనుగోళ్లను కలెక్టర్, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, చీరాల ఎమ్మెల్యే కొండయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేమలేని పొగాకు బేళ్లు కొనుగోలుకు తీసుకోని రావాలని రైతులకు సూచించారు. పొగాకు కొనుగోలు విషయంలో రైతులు అధైర్యపడొద్దని ఆయన చెప్పారు. చివరి ఆకు వరకు ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తుందని కలెక్టర్ చెప్పారు. (తరువాయి 4లో...)



# అంతర్జాతీయ స్థాయిలో మెరిసిన పల్నాటి ఆణిముత్యం

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 21)

పల్నాటి ప్రాంత దంత వైద్యులు ఎస్ మురహరిరావు మనవడు వెంకట ఆదిత్య అంతర్జాతీయ స్థాయిలో ద వరల్డ్ స్కాలర్షిప్స్ క్యాంపస్ నందు అత్యున్నత పురస్కారాన్ని పొంది పల్నాటి ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో విస్తరింప చేశాడు. ఖతార్ దేశపు రాజధాని అయిన దోహ ముఖ్య పట్టణంలో 163 దేశాలు, 6,000 ఉన్నత పాఠశాలలు, 13,000 విద్యార్థులు పాల్గొన్నటువంటి "ద వరల్డ్ స్కాలర్షిప్స్ క్యాంప్" నందు పల్నాడు ప్రాంతపు సుప్రసిద్ధ దంత వైద్యులు ఎస్ మురహరిరావు, కల్పనా దేవి మనవడు, కాలిఫోర్నియా సిలికాన్ సిటీ ఆఫ్ ద వరల్డ్ శాన్జోష్ పట్టణము నందు నివాసము



గల మురహరిరావు కుమారుడు వెంకట దినేష్, మాధవి కుమారుడు వెంకట ఆదిత్య పాల్గొనడమే కాకుండా, రెండవ అత్యున్నత పురస్కారాన్ని పొందడంతో పాటు, పెయింటింగ్, మ్యూజిక్, జనరల్ నాలెడ్జ్, సైన్స్, లిటరేచర్ వంటి వివిధ రంగాలలో వ్యక్తిగత ట్రోఫీలను సాధించి కీర్తి ప్రతిష్టలు పొందడం జరిగింది. ఈ విద్యార్థి రోబోటిక్స్, మెడిసిన్ రంగాలలో అద్భుతమైన ప్రయోగాలు చేసి అందరి మన్ననలు పొందుతున్నాడు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డాక్టర్ ఎస్ మురహరిరావు మాట్లాడుతూ నేటి విద్యార్థులు విద్యతో పాటుగా, వివిధ రంగాలలో నిష్టానులై ఉండాలని, సాంకేతిక అంశాలపై పట్టు సాధించడం ద్వారా అత్యున్నత స్థానాన్ని పొందవచ్చని అభిలాషించారు. పల్నాడు ప్రాంతంలో ఇటువంటి విద్యార్థులు ఎవరైనా ఉంటే, తమ దృష్టికి తీసుకువచ్చి నట్లయితే వారికి అన్ని రకలుగా సహాయ,సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం రోటరీ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ పలనాటి ప్రాంతం యొక్క (తరువాయి 4లో...)

# ఆత్మను, మనసును, శరీరాన్ని ఏకం చేసే సాధనం యోగ

## ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 21)

ఆత్మను, మనసును, శరీరాన్ని ఏకం చేసే సాధనం యోగ అని ప్రతి ఒక్కరూ తమజీవితంలో యోగ ను భాగం చేసుకుని ఆరోగంగా ఉండాలని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం ఒంగోలు మినీ స్టేడియంలో జరిగిన 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకల్లో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, నగరమేయర్ గంగాడ సుజాత తదితరులు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగాచార్యులు ఏడుకొండలు ఆధ్వర్యంలో యోగ ఔత్సాహికులతో కలసి యోగాసనాలు చేసారు. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, యోగ యొక్క గొప్పతనాన్ని ప్రయోజనాలను ప్రజలకు అందించాలన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచనలకు రూపకల్పనే ప్రపంచమంతా 2014 జూన్ 21 నుండి అంతర్జాతీయ యోగ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఆత్మను, మనసును, శరీరాన్ని ఏకం చేసే సాధనం యోగ అని అన్నారు. ఈ అపూర్వ యోగ విద్యను సామాన్యుల దరికి చేర్చడం ద్వారా ప్రజలందరినీ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకుని యోగాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని నేడు విశాఖ తీరంలో అద్భుతంగా నిర్వహించడం మనమంతా తిలకిస్తొవున్నామన్నారు. విశాఖ తీరంలో జరిగే యోగ కార్యక్రమంలో 5 లక్షల మంది యోగ ఔత్సాహికులు పాల్గొనడం, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మంది ప్రజలు యోగ కార్యక్రమాల్లో పాల్గొనడం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించబోతున్నట్లు తెలిపారు. స్థానిక శాసన సభ్యుల సహకారంతో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం సమిష్టిగా కృషి చేసి జిల్లాలో యోగాంధ్ర క్యాంపెయిన్ ను విజయవంతం చేసినందుకు ఈ సందర్భంగా ఎంపీ శ్రీనివాసులు రెడ్డి, జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ, ప్రతి ఒక్కరూ తమజీవితంలో యోగ ను భాగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ రోజు వైజాగ్ తీరంలో జరుగుచున్న యోగ కార్యక్రమంలో గౌరవ భారత ప్రధానిమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి 5లక్షల మంది (తరువాయి 4లో...)





# ఆత్మను, మనసును, శరీరాన్ని ఏకం చేసే సాధనం యోగ



బహుమతి రావడం జరిగిందని, ఈ యోగ సాంగ్ ను ఆలపించిన గాయకులు శరత్ కుమార్ కు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రత్యేక అభినందనలు తెలియచేశారు. ఈ రోజుతో యోగ ను ఆపకుండా ప్రతి ఒక్కరూ యోగ ను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజుల నుంచి అన్నీ ప్రాంతాల్లో యోగ యొక్క ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ రోజు వైజాగ్ బీచ్ రోడ్డు లో జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమంలో ప్రధాన మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొన్నారన్నారు. అనంతరం యోగ ప్రతిజ్ఞ చేశారు. జిల్లాలో నెల రోజుల పాటు యోగాంధ్ర మాసోత్సవాలను ఘనంగా విజయవంతంగా నిర్వహించేందుకు కృషిచేసిన జిల్లా అధికారులకు, యోగ సాధకులకు ఈ సందర్భంగా మెమెంటోలను ప్రధానం చేసారు. ప్రతి మూడవ శనివారం నిర్వహించుకోనుచున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రతిజ్ఞ చేసారు. ఈ సందర్భంగా మినీ స్టేడియం ఆవరణలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, నగర మేయర్ గంగాడ సుజాత తదితరులు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, బిసి కార్పోరేషన్ ఈడి వెంకటేశ్వర రావు, సెట్నల్ సీఈఓ శ్రీమన్నారాయణ, డీఆర్ డి ఎ, మెప్మా పిడిలు నారాయణ, శ్రీహరి, జిల్లా విద్య శాఖాధికారి కిరణ్ కుమార్, పశు సంవర్ధక శాఖ జేడి రవి కుమార్, డిఎస్ఓ శ్రీమతి పద్మశ్రీ, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, డిఎస్డిఓ రాజరాజేశ్వరి, ఆయుష్ ఆర్డిడి వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు, యోగ సాధకులు, తదితరులు పాల్గొన్నారు.







యోగ ఔత్సాహికులతో పాల్గొనుచున్నారన్నారన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఒక లక్ష 50 వేల ప్రదేశాల్లో రెండు కోట్ల మంది ప్రజలు యోగ కార్యక్రమంలో పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించబోతున్నట్లు తెలిపారు. గత నెల మే 21 నుండి నెల రోజుల పాటు జిల్లాలో యోగాంధ్ర మాసోత్సవాలను ఘనంగా నిర్వహించినందులకు అన్నీ శాఖల అధికారులకు, ఆయా శాఖల సిబ్బందికి, పూర్తి సహకారం అందించిన ప్రజాప్రతినిధులకు, యోగ సాధకులకు, జిల్లా కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది. ముఖ్యంగా 20వ తేదీ శుక్రవారం ఇదే మినీ స్టేడియంలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో రాష్ట్ర స్థాయి యోగ కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించిన మెప్మా, డిఆర్డిఏ పిడి లను ప్రత్యేకంగా అభినందిస్తూ, జిల్లాలో యోగ కాంపిటిషన్స్ ను విజయవంత గా నిర్వహించిన సెట్నల్ సిఈఓను, ప్రత్యేకంగా అభినందిస్తూ రాష్ట్ర స్థాయి యోగ కాంపిటిషన్స్‌లో ప్రకాశం జిల్లా చెందిన ఏడు మంది గెలుపొందడం సంతోషదాయకమన్నారు. యోగ సాంగ్ కు రాష్ట్ర స్థాయిలో మన ప్రకాశం జిల్లాకు మొదటి




## పొగాకు రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది







## బ్లాక్ బర్లీ పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రచారం చేయాలి



సమాచారం వస్తుందన్నారు. గ్రామాలలో క్షేత్రస్థాయి వ్యవసాయ శాఖ సిబ్బంది రైతుల ఇళ్లకు వెళ్లి మాట్లాడాలన్నారు. అవసరమైతే రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి వారి పొగాకులో తేమను గుర్తించడానికి తేమ యంత్రాలను కొనుగోలు చేస్తామని చెప్పారు. కొనుగోలుపై ఎలాంటి దుష్ప్రచారం రాకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, మార్క్ ఫెడ్ ఏడి కరుణశ్రీ, ఉప కలెక్టర్ లవన్న, వీక్షణ సమావేశం ద్వారా మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో మెరిసిన పల్నాటి ఆణిముత్యం

కీర్తి ప్రతిష్టలను పెంచుతూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన వెంకట ఆదిత్యను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ డిప్యూటీ గవర్నర్ కొండవీటి రామకోటయ్య, సీనియర్ రొటీరియన్ సిద్ధం రాజు, చెరుకూరి నరసింహారావు, పఠాన్ నాగూర్ వలి, తదితరులు పాల్గొన్నారు.

## యోగా కార్యక్రమాల్లో జనసేన ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 21)**

మార్కాపురం పట్టణం సిఫాని బజార్‌లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా కార్యక్రమంలో జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి మార్కాపురం ఇంచార్జ్ పీవి కృష్ణారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, బెల్లంకొండ రామకృష్ణ, షరీఫ్, పిచ్చయ్య, శ్రీను, జనసేన వీర మహిళలు, స్థానిక సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.





# దైనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి











**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూన్ 21)**

యోగా వలన కలిగే లాభాలను, ప్రయోజనాలను తెలుసుకొని దైనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. శనివారం, 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సూర్యలంక బీచ్ లో యోగ కార్యక్రమాన్ని 10వేల మందితో ఘనంగా నిర్వహించారు. యోగ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, చీరాల శాసనసభ్యులు ఎం మాలకొండయ్య పాల్గొన్నారు. కార్యక్రమంలో కేర్ యోగా నాచురోపతి మెడికల్ కాలేజీ విద్యార్థిని,విద్యార్థులు నిర్వహించిన యోగా ప్రదర్శనలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి జేత జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ప్రకటింపజేసుకొని 175 దేశాలలో ఈరోజు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. నెల రోజుల నుండి ఈ కార్యక్రమాన్ని జిల్లాలో, మండలాల్లో, ప్రతి పంచాయతీలో జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రాచీన కాలం నుండి గురువులు, మహర్షులు, ఋషులు మానవ జీవితాన్ని సాధారణంగా కాకుండా ఒక మెరుగైన జీవితం గా ఆహ్లాదకరమైన, సంతోషకరమైన, జీవితం గా ఎలా మలుచుకోవాలని ఉద్దేశంతో పరిశోధించారని అన్నారు. మనం దైనందిన జీవిత ప్రవాహంలో కొట్టుకుపోయే క్రమంలో చిన్న వయసులోనే వృద్ధులుగా తయారవుతున్నామని అన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నామని అన్నారు. ఎక్కువ సంవత్సరాలు జీవించినప్పటికీ అది ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన, ఆనందదాయకమైన జీవితం గడపటంలేదని అన్నారు. మహర్షులు ప్రాచీన గురువులు కనిపెట్టినటువంటి ప్రకృతి రహస్యం యోగా అని అన్నారు. యోగ వలన ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చని తెలిపారు. జీవన క్రమంలో వచ్చి అనారోగ్యాలు దరిచేరవన్నారు. ఇంతటి మహోత్తరమైన విషయాన్ని వారు కనుగొని మనకు తెలియజేసి పరంపరగా కొనసాగుతూ భారతీయులు జీవితంలో వెలుగొందుతున్నారని అన్నారు. యోగాను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితికి పరిచయం చేసి ప్రపంచానికి పరిచయం చేసిన రోజు ఈ రోజని ఆయన తెలిపారు. ఈ రోజున అంతర్జాతీయ దినోత్సవం ఆంధ్ర రాష్ట్రంలో జరుపుతున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈరోజు జాతీయ యోగా దినోత్సవంను విశాఖపట్టణంలో 5 లక్షల మందితో ఏకబిగిన నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇది గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుల్లో ఎక్కుతుందన్నారు. ఈరోజు గతంలో గుజరాత్ లో ఉన్న రికార్డులను మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు చెరిపేస్తున్నారని, వాటిని తిరగరాస్తున్నారని అన్నారు. యోగ వలన ప్రయోజనాలు, లాభాలు అందరికీ తెలియాలన్నారు. యోగులు, మునులు, మహర్షులు అందించటువంటి విలువైన ఈ విషయాలను గ్రహించి భావి భారత తరాలు ఈ పరంపరను కొనసాగించాలని అన్నారు. వారి జీవితాలను ఆహ్లాదం, ఆనందం గా ఉంచుకోవాలన్నారు. 2047 నాటికి భారత దేశం వికసిత్ భారత్ లక్ష్యంగా, ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంతో పనిచేస్తున్నారని తెలిపారు. మనకి ఆర్థిక, సంక్షేమ లక్ష్యాలు నెరవేరుతాయని అన్నారు. మనందరం సుభిక్షంగా ఉంటామని అన్నారు. మన ఆరోగ్యం అంతే నాణ్యమైన, మెరుగైన, ఆహ్లాదకరమైన, సంతోషకరమైన మంచి జీవితాన్ని అనుభవించడానికి స్వర్ణాంధ్రతో పాటు యోగాంధ్ర వైపు మనం వెళుతున్నామని తెలిపారు. ఈరోజు 3 శనివారం మన రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర అనే కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు. ప్లాస్టిక్ రహిత సమాజం వైపు ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని ఆయన అన్నారు. బాపట్ల నియోజకవర్గంలో సూర్యలంక బీచ్ లో జిల్లా స్థాయి 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం ఇంత ఘనంగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు అధికారులకు, విద్యార్థినీ విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ, యోగాంధ్రవలన ఆరోగ్యం, ఆనందం ప్రతి మనిషికి దక్కాలని ఆయన అన్నారు. యోగాంధ్ర ను ఒక ప్రభుత్వ కార్యక్రమంగా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులు ఎక్కించే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. యోగాంధ్ర ద్వారా యోగాను నేర్పించడం, ప్రతిరోజు చేయించడం, యోగాను రోజు చేయటం వలన మంచి ఆరోగ్యంతో మన దైనందిన కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటామని, తెలివిగా ఆలోచిస్తామని ఆయన అన్నారు. అదే హుషారుతో భారత దేశమంతా మన పనితనం వలన భారతావని ప్రపంచ దేశాల్లో జేరి ఈరోజు 4 స్థానంలో ఉందన్నారు. రాబోవు రోజుల్లో 2047న వికసిత్ భారత్ వైపు వెళ్తున్నామని అన్నారు. అంతకంటే ముందే మొదటి లేక రెండవ స్థానంలో ఉంటాం అనే సందేహం లేదన్నారు. అందరం ఏ పని చేసినా ఇష్టపడి, క్రమశిక్షణతో, సమయానికి పూర్తిచేసే విధంగా పనిచేయాలన్నారు. యోగాను ప్రతిరోజు అలవర్చుకోవాలి, దానివల్ల ఆరోగ్యం, ఆనందమే కాకుండా కుటుంబానికి తద్వారా దేశానికి మేలు చేసే ఆలోచన ఉంటుందన్నారు. మనందరం బాగుండాలి కలిసి ఉండాలి అని అన్నారు. ఎన్నో మతాలు, కులాలు, దైవాలు,దైవత్వాలు, సాంప్రదాయాలు, సంస్కృతులు కలిసి ఉన్న భారతమాత ముద్దుబిడ్డలం అని అన్నారు. భారతదేశంలో పుట్టినందుకు మనందరం గర్వపడాలని అన్నారు. రాష్ట్రంలో మనలను మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమాలు జరుపుకుంటున్నామని అన్నారు. జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ వారి సూచన మేరకు పనిచేస్తూ 22వ స్థానంలో ఉన్న జిల్లాను 5వ స్థానానికి తీసుకువచ్చే విధంగా కృషి చేసినందుకు అభినందనలు తెలిపారు. ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని ఒకటి లేక రెండవ స్థానాల్లో, రాష్ట్రాన్ని మొదటి స్థానంలో, బాపట్ల జిల్లాను ఒకటి లేక రెండవ స్థానంలోకి తీసుకురావడానికి మనందరి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా చీరాల శాసనసభ్యులు ఎం మాలకొండయ్య మాట్లాడుతూ, ప్రపంచంలోని సమస్త మానవాళికి యోగా వలన మంచి జరగాలని ఆయన అన్నారు. ఈ సాంప్రదాయాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి దృష్టికి తీసుకువెళ్లి ప్రపంచ యోగా దినోత్సవం జరుపుకోవడానికి అనుమతి సంపాదించారని, జూన్ 21న యోగా దినోత్సవం గా జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్లోని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా, ఆనందంగా, ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ యోగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని అన్నారు. యోగాను దయనందన జీవితంలో ఒక భాగం చేసుకొని సాధన చేయాలని అన్నారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు ఇంత ఘనంగా నిర్వహించడానికి కారుకులైన అధికారులను, యోగా గురువులను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, చీరాల శాసనసభ్యులు ఎం.మాలకొండయ్య శాలువా మరియు మెమొంటో లతో సత్కరించారు. యోగా కార్యక్రమం అనంతరం బాపట్ల నగరవణంలో జిల్లా కలెక్టర్, బాపట్ల శాసనసభ్యులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, డిఆర్డిఏ పి డి శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ బి శ్రీనివాసరావు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి పి గ్లోరియా, జిల్లా అధికారులు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జాయింట్ పట్టాదారుల సమస్యల పరిష్కారానికి చర్యలు

## తహశీల్దార్ ఎం వి కృష్ణారెడ్డి



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 21)**

అన్నదాత, తల్లికివందనం పథకాలలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న జాయింట్ పట్టాదారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తహశీల్దార్ ఎం వి కృష్ణారెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలో రీసర్వే పూర్తయిన మూగచింతల, కొండయపాలెం, దొండలేరు, సలకనూతల, మాదలవారిపాలెం, రామాయణ కండ్రిక, అక్కచెరువు, జువ్వలేరు, అన్నవరం, నిమ్మవరం, రాములవీడు, టి.సల్లూరు, ఈగలపాడు, కుంచెపల్లి, తుమ్మగుంట గ్రామాల నందు జాయింట్ పట్టదారులుగా నమోదు కాబడిన రైతులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయిన అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం మొదలైన పథకములు పొందటంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించుటకు రాష్ట్ర ప్రభుత్వము ప్రత్యేక సబ్ డివిజన్ డ్రైవ్ను చేపట్టింది. దీనికి రెవెన్యూ డిపార్ట్మెంట్ సబ్ డివిజన్ సేవ కొరకు నిర్ధారించిన రూ.550 మినహాయింపు ఇచ్చి కేవలం నామమాత్రపు ధరఖాస్తు రుసుము రూ.50 సంబందిత గ్రామ సచివాలయంలో చెల్లించిన ఎడల జాయింట్ పట్టదారుల భూములను సబ్ డివిజన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ ఉచిత సేవ అవకశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జూన్ 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే ఇది వర్తిస్తుందన్నారు. కావున ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు.

# పొదిలిలో ఘనంగా యోగాంధ్ర వేడుకలు











**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 21)**

ప్రకాశం జిల్లా పొదిలి నగర పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్లో దాదాపు వెయ్యి మందికి పైగా యోగాసనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. పొదిలి లోని పలువురు ప్రముఖులు, వివిధ కళాశాలల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు. యోగ శిక్షకులు అప్పల శంకర్ శిక్షణలో గత నెలరోజుల నుంచి మున్సిపల్ కమిషనర్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తూ ఈ రోజు ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుల పిలుపు మేరకు చివరి రోజు ముగింపు వేడుకలను భారీ ఏర్పాట్ల నడుమ సంబరంలా నిర్వహించారు. దేశమంతా ఆరోగ్యంగా ఉంటే ప్రజలు ఆసుపత్రులకు వెళ్లే స్థితిలోకి రాకుండా యోగ కాపాడుతుందని పలువురు వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నారాయణ రెడ్డి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, బెల్లంకొండ శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిడిపి పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి, శివాలయం ప్రతిపాదిత ఛైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, కరిముల్లా బెగ్, ఎక్సైజ్ సిఐ అరుణ కుమారి, వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, చైతన్య కళాస్రవంతి నాగశ్రీ, శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతిరావు, ఆర్ఐ శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగువేల ఎకరాలకు నోటిఫికేషన్ విడుదల చేయడం

## రైతుల మనోభావాలు దెబ్బతీయడమే

## 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 21)**

సూపర్ సిక్స్ పథకాలలో పచ్చని పంటలు పండే భూములను భారీ పరిశ్రమలకు కేటాయిస్తామని చెప్పలేదు కదా ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు అని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈరోజు సుమారు నాలుగువేల ఎకరాలకు నోటిఫికేషన్ విడుదల చేస్తూ ప్రకటించటం రైతులు, ప్రజల మనోభావాలను దెబ్బతీ యుటమేనని శ్రీనివాసులు తెలిపారు భూములతో పాటు కొన్ని వందల ఇండ్లు కూడా ఖాళీ చేయాలని నోటిఫికేషను ఇవ్వటం విడ్డూరంగా ఉన్నందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రైతుల భూములను బడ పారిశ్రామికవేత్తలకు వేల ఎకరాలను కట్టబెడితే అభివృద్ధి చెందుతుందా అని ప్రశ్నించారు. ప్రభుత్వం వ్యూహాత్మకంగా రైతులను దగా చేస్తుందని రైతుల పొట్ట కొట్టే కార్యక్రమం చేస్తూ అధికారం ఉంది కదా అని వ్యవహరిస్తే రైతుల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని ఒకటి రెండు రోజులలో ఉద్యమ కార్యచరణను రూపొందించుకొని ఉద్యమం చేపట్టబోతున్నామని శ్రీనివాసులు తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మీరు రైతుల వైపు ఉంటారా లేక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పిన విధంగా నడుచుకుంటారో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైనదని కూటమి ప్రభుత్వంలో రైతులకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఎలా ఉండగలుగుతున్నారని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ని శ్రీనివాసులు ప్రశ్నించారు. పరిశ్రమల మాకు వద్దు మా భూములు మాకు ముద్దు అని ప్రభుత్వానికి విన్నవించుకున్న ప్రభుత్వం పట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరించడం దారుణమని అన్నారు. చావో రేవో తెలుసుకోవాల్సిన సమయం రైతులకు ఏర్పడిందని అలాంటి పరిస్థితిని సృష్టించిన ప్రభుత్వం బాధ్యత వహించాలని శ్రీనివాసులు తెలిపారు. కారేడు భూములతో పాటు ఉలవపాడు మండలంలో అన్ని గ్రామాలకు భారీ పరిశ్రమల వలన పొల్యూషన్ ఏర్పడి ప్రజలందరికీ ఇబ్బంది జరుగుతుందని మండలంలోని ప్రజలందరూ గమనించి ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని శ్రీనివాసం తెలిపారు.

# 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ప్రకాశం జిల్లా పోలీసులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 21)

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం ఒంగోలు పోలీస్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ , పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. యోగా గురువు సూచనలను అనుసరిస్తూ వివిధ యోగాసనాలను సాధన చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రూపాయి ఖర్చు లేకుండా

**రూపాయి ఖర్చు లేని మహా ఔషధం 'యోగా'**
**జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్**
**ఆరోగ్యకర జీవనానికి యోగా కీలకం**
**ఒత్తిడిని జయించే సాధనం యోగా**
**రోజువారీ యోగా అలవాటు చేసుకోవాలని పోలీసులకు సూచన**
**పోలీసు కుటుంబం ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించిన జిల్లా ఎస్పీ**

మన ఆరోగ్యాన్ని కాపాడుకునే మార్గాల్లో యోగా సాధన ప్రధానమైనదని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రధానిమంత్రి , ముఖ్యమంత్రి నేడు విశాఖలో యోగా డే సందర్భంగా 5 లక్షల మందితో యోగా సాధన నిర్వహించడం జరిగిందన్నారు. ఈ యోగ కార్యక్రమంలో ప్రకాశం పోలీస్ శాఖ నిర్వహించటం జరిగిందని, యోగా భారతీయ సంస్కృతిలో భాగమని, మనం ప్రపంచానికి అందించిన విలువైన బహుమతుల్లో ఒకటని, యోగా అంటే కేవలం ఆసనాలే కాదని, శరీరం, మనసు మధ్య సమతుల్యం ఏర్పరిచే గొప్ప విన్యాసాలని, మన జీవితంలో ఎదురయ్యే సవాళ్ళను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుతుందని, మంచి ఆరోగ్యం మరియు ఏకాగ్రతన పెంచుటలో సాధనమన్నారు. యోగా సాధన పెద్ద కష్టమేమి కాదని, ప్రతి చిన్న ఆసనం మన మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు ఉపయోగ పడుతుందన్నారు. పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో ఎండ మరియు వానలను లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారని, అలాంటి శారీరక, మానసిక ఒత్తిడి తట్టుకునేందుకు యోగా అత్యంత ఉపయుక్తమైన సాధనమని, యోగా పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. మనమే కాదు మన ఇంటి కుటుంబ సభ్యులకు కూడా యోగా సాధన వల్ల కలిగే ప్రయోజనాలు వివరించాలన్నారు. యోగా ఒక సంజీవని లాంటిదని, కూర్చున్న చోటనే మనం చేసే ఆసనాలతో



ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. కావున యోగాని ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలని, దీనిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, ఆర్ఐ సీతారామిరెడ్డి, ఎస్ఐలు, యోగ గురువు ముప్వల శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

## కందులూరు పాఠశాలలో యోగ దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జూన్ 21)

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని టంగుటూరు మండలం కందులూరులోని ఉన్నత పాఠశాలలో పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్ శ్రావణ కుమార్, టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సూక్ష్మ యోగ, యోగాసనాలు, ప్రాణాయామం కార్యక్రమాలు విద్యార్థులచే నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సుబ్బారావు మాట్లాడుతూ ఆరోగ్యానికి యోగ మంచిదని, మానసిక శారీరక ఆరోగ్యాలు దృఢంగా ఉంటాయని, ప్రతి ఒక్కరూ ప్రతిరోజు కనీసం అరగంట యోగ చేయాలని అన్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలలో యోగాకు పెద్దపీట వేశారని, అంతర్జాతీయంగా కూడా నేడు యోగ ప్రాముఖ్యత పెరిగిందని, అందుకనే ప్రతి సంవత్సరం జూన్ 21న యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, రవిశంకర్, భాస్కరాచారి, పద్మావతి, సుభాషిని, వసుంధర, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు యోగ సాధన చేయాలి ఎంపీడీవో ఎన్ విజయ








(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 21)

మండల కేంద్రమైన ఉలవపాడు జీవి ఎస్ ఎం ప్రభుత్వ హైస్కూల్ ప్రాంగణంలో శనివారం ఎంపీడీవో ఎన్ విజయ ఆధ్వర్యంలో 11 అంతర్జాతీయ యోగా డే సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నెల రోజులుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులు అవ్వడం అదృష్టమని విద్యార్థులందరూ యోగ ఆవశ్యకతను గుర్తించి నిరంతరం సాధన చేయాలని ఆమె కోరారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అందరితో ప్రాణాయామం, వృక్ష ఆసనం, పద్మాసనం, ధ్యానం వంటి యోగాసనాలు డెమో ద్వారా చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్. విజయ, ఎమ్మార్వో టి. శ్రీనివాసరావు, ఎస్సై కె.అంకమ్మ, ఈ ఓ ఆర్ డి శ్రీనివాసులు, సెక్రటరీ వీరయ్య, సచివాలయ సిబ్బంది, హెడ్ మాస్టర్ పి.వెంకటరత్నం, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, నర్సింగ్ స్టాఫ్, ఆశ వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 21)

ఒంగోలు ఏనుగు చెట్టు వద్ద గల ప్రమీల ఆహార్‌లో వాసవి క్లబ్ ఒంగోలు విజన్ డాన్ టు డెస్క్(ఉదయాస్తమ సేవలలో భాగంగా) వారి ఆధ్వర్యంలో ఉపాస్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ ఒంగోలు వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ పువ్వాడ నాగవెంకట నారాయణ ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారు. వాసవి క్లబ్ ఇంటెర్నేషన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ అచ్యుత శ్రీనివాస్ వైద్య శిబిరంలో రక్త పరీక్షలు , ఉచిత మందులు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి నిర్వహించిన వైద్య శిబిరం నందు సుమారు 300 మందికి షుగరు, బి పి, ఈ సి జి, హెచ్‌బీఏ 1సీ, ఆర్ బి ఎస్ , దయాబెటిక్ రెటినోపతి వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు అందజేశారు. ఉచిత వైద్య శిబిరం నందు ఉపాస్ హాస్పిటల్ ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ప్రకాష్ చవల, ఎముకలు, కీళ్లు , జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్, డాక్టర్ శ్రీధర్ చివుకుల, గుండె సంబంధ వైద్య నిపుణులు, ఇంటర్వెన్షనల్ కార్డియాలిజిస్టు, డాక్టర్ పోకూరి శ్రీనివాస్, మెదడు, నరములు, పక్షవాత వైద్య నిపుణులు, డాక్టర్ జయవర్ధన్, హార్మోన్ సంబంధిత వైద్య నిపుణులు, డాక్టర్ జి శ్రీనివాస్ దయాబెటాలాజిస్ట్ మరియు సాధారణ వ్యాధుల వైద్య నిపుణులు పాల్గొన్నారు. మెగా వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి ఉపాస్ హాస్పిటల్ నందు 30 రోజుల పాటు ఉచిత ఓ పి , నిర్ణీత వైద్య పరీక్షల పై 50% రాయితీ ఇవ్వనున్నట్టు ఉపాస్ హాస్పిటల్ డైరెక్టర్స్ డాక్టర్ ఉమాపతి చౌదరి, డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ అనపర్తి శ్రీనివాస్ తెలియ చేశారు. గుండె సంబంధ వైద్య పరీక్షలు చేయించుకోవడం వలన ముందస్తు ఆరోగ్య సమస్యలు గుర్తించి సరియైన వైద్యం చేయించుకోవడానికి ఉపయోగకరం అవుతుంది అని ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ శ్రీధర్ చివుకుల తెలియ చేశారు.

మెగా వైద్య శిబిరం నందు వాసవి క్లబ్ ఒంగోలు విజన్ ప్రెసిడెంట్ పబ్బిశెట్టి రాజేష్, సెక్రటరీ చీమకుర్తి శివ ప్రసాద్, పూటుకూరి మహేష్, వైస్ గవర్నర్ గుర్రం రంగనాథ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ టంగుటూరి రంగ స్వామి, కాబినెట్ జాయింట్ సెక్రటరీ ఎఎల్‌వి సత్యనారాయణ, సామి సత్యనారాయణ, కె.వాసవి ప్రియదర్శిని, బొమ్మిశెట్టి కిషోర్, జోన్ చైర్మన్ కవితా రాణి, రీజియన్ చైర్మన్ చలువాది సత్యనారాయణ, ఉపాస్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ ఆనంద్ కుమార్, ఆర్థోఫిజీషియన్ అసిస్టెంట్ డాక్టర్ జగదీష్, పి ఆర్ ఓ మల్లికార్జున, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.




## టిఆర్ఆర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్‌లో యోగా దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 21)

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం టిఆర్ఆర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, కందుకూరు టిఆర్ఆర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, కందుకూరు ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలి ఆధ్వర్యంలో జూన్ 21వ తేదీ ఉదయం ఘనంగా నిర్వహించారు. ఉదయం 6:30 గంటల నుంచి 8:30 గంటల వరకు కళాశాల ఆవరణంలో "మెగా యోగా సాధన"కార్యక్రమం నిర్వహించ బడింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, వార్డు సచివాలయ సిబ్బంది, వైద్యశాఖ సిబ్బంది , మున్సిపల్ కమిషనర్ సహకారంతో పాల్గొన్నారు. యోగా కార్యక్రమానంతరం స్వచ్ఛందంగా మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణలో భాగంగా కళాశాల ఆవరణను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కళాశాల ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలి మాట్లాడుతూ, "యోగా మన దైనందిన జీవనశైలిలో భాగమై ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుంది. విద్యార్థులు ఈ అవగాహనతో ముందుకు సాగాలి" అని పేర్కొన్నారు.

## కృష్ణ చైతన్య ఇనిస్టిట్యూట్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 21)

కృష్ణ చైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ మార్కాపురంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాను జూన్ 21వ తేదీన విద్యార్థుల ఉత్సాహంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ వి కృష్ణారెడ్డి అధ్యక్షత వహించగా, ఎన్ఎస్ఎసఎ యూనిట్ సమన్వయంతో యోగా శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రొఫెషనల్ యోగా ట్రైనర్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు ఆసనాలు, ప్రాణాయామం, మరియు ధ్యానం వంటి యోగా విధానాలను ప్రాక్టికల్ డెమోలతో అందించారు. యోగా ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, దాని వల్ల పొందగలిగే శారీరక మరియు మానసిక లాభాల గురించి వివరించారు. ప్రిన్సిపాల్ డా. వి. కృష్ణా రెడ్డి మాట్లాడుతూ "యోగా అనేది మన భారతీయ వారసత్వంలో ఒక అమూల్యమైన భాగం. ఇది కేవలం వ్యాయామమే కాదు, ఆరోగ్యకరమైన జీవనశైలికి దారి తీసే మార్గం. విద్యార్థులుగా ఉండగానే ఈ అలవాటును అలవరుచుకుంటే, అది భవిష్యత్తులో గొప్ప ప్రయోజనాన్ని ఇస్తుంది. యోగా అనేది ఒక అడ్వాన్స్ హాబిట్‌లా తీసుకోవచ్చు, ఇది ఆరోగ్యంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్, విభాగాధిపతులు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, అధ్యాపకులు, నాన్-టెచ్చింగ్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా యోగాలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో శ్రద్ధ, ఆత్మనిగ్రహం, ఆరోగ్యంపై అవగాహన, మరియు సంపూర్ణ అభివృద్ధికి మార్గదర్శకత కలిగేలా చైతన్యం ఏర్పడింది. యోగాను రోజువారీ జీవనంలో భాగంగా చేసుకోవాలనే సందేశం అందరికీ చేరింది.





# దళిత యువకులపై పోలీసు దాష్టీకానికి నిరసన

## – 28న ఛలో తెనాలి – కరపత్రాలు ఆవిష్కరించిన దళిత నాయకులు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 21)**



తెనాలిలో దళిత ముస్లిం యువకులపై దాడి చేసిన పోలీస్ సిఐలు రాములు నాయక్, రమేష్ బాబులను అరెస్టు చేయాలని డిమాండ్‌తో ఈనెల 28న చలో తెనాలి కార్యక్రమం జరుగుతుంది. ఛలో తెనాలి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కరపత్రాలను బాపట్ల ఎన్జీవో హోం బొమ్మల్ సెంటర్ వద్ద దళిత నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ గత నెలలో తెనాలి అయితనగర్ కు చెందిన దళిత ముస్లిం యువకులను రౌడీల పేరుతో తెనాలి 2 టౌన్ సీఐ గ్రాములు నాయక్ 3 టౌన్ సిఐ రమేష్ బాబులు నడిరోడ్డుపై తాలిబన్ తరహా కిరాతక ఖాకీ లాఠీలతో హింసించారన్నారు. నేరాలకు న్యాయస్థానాలు శిక్షలు విధించాలి కానీ పోలీసులకు శిక్షించే అధికారం లేదన్నారు. పోలీస్ అధికారులు కేసులు నమోదు చేసి కోర్టులో నిరూపించి శిక్షలు వేయించాలే కానీ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే అధికారం పోలీసులకు లేదన్నారు. బాపట్ల జిల్లా రేనంగి వరం పోలీస్ స్టేషన్లో దళితుడు గొల్లమూడి తిరుపాలును పోలీస్ స్టేషన్లో కొట్టిన రేనంగి ఎస్ఐ బలగాని జగన్మోహన్‌రావుకు, మరో హెడ్ కానిస్టేబుల్ కాసా కిరణ్ కుమార్ లకు గత సంవత్సరం ఒంగోలు ఎస్సీ ఎస్టీ కోర్టులో మూడు సంవత్సరముల జైలు శిక్ష విధించిందన్నారు. ఎస్సీ (20/2017 జడ్జిమెంట్ ఫిబ్రవరి 26 వ తేదీ 2024 వ సంవత్సరం) పోలీసులకు కొట్టే హక్కు ఉంటే ఒంగోలు ఎస్సీ ఎస్టీ కోర్టు ఎస్సై హెడ్ కానిస్టేబుల్ లకు శిక్ష ఎందుకు వేసిందన్నారు. గత ప్రభుత్వంలో రఘురామ కృష్ణరాజును సి బి సి ఐ డి విచారణలో రహస్యంగా ఆఫీసులో పోలీసులు కొట్టారని ప్రస్తుత ప్రభుత్వం విచారణ జరిపి ఇప్పుడు కేసు నమోదు చేసి ఎందుకు విచారణ జరుపుతుందన్నారు. డీజీపీ కావలసిన దళితుడైన పివి సునీల్ కుమార్ ను ఎందుకు సస్పెండ్ చేసిందన్నారు. రఘురామకృష్ణరాజును విచారణలో భాగంగా పోలీసులు కొడితే డిజిపి స్థాయి అధికారి దళితుడైన సునీల్ కుమార్ ను సస్పెండ్ చేయడం తెలుగుదేశం ప్రభుత్వ ద్వంద్వ నీతికి నిదర్శనం అన్నారు. పోలీసులు కొడితే తప్పేమిటి నేరానికి కులం మతం ఉండదు అన్న హోం మంత్రి మరియు రాజ్యాంగ నిపుణురాలు వ్యాఖ్యలు. ఇటీవల కర్నూలు జిల్లా ఆదోనిలో కూటమి ప్రభుత్వ ఏడాది సంబరాలలో బిజెపి ఎమ్మెల్యే పార్థసారథి మాదిగ కులానికి చెందిన సర్పంచిని వేదిక మీదకు పిలవకుండా క్రిస్టియన్ అని అవమానించడం తెలుగుదేశం పార్టీకి చెందిన రాష్ట్ర మహిళ నాయకురాలు సర్పంచి ఎస్సీ అని చెప్పి అవమానించడం వేదిక పైకి పిలవకపోవడం కులం మతం వలనేనని హోం మంత్రి తెలుసుకోవాలన్నారు. రెండు నెలల క్రితం ఒంగోలులో తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ రౌడీ షీటర్ వీరయ్య చౌదరి హత్య జరిగితే హుటా హుటిన అర్ధరాత్రి హోం మంత్రి అనిత ఎందుకు వచ్చారన్నారు. తెనాలి రౌడీ గంజాయి బ్యాచ్ అంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా మాజీ రౌడీ షీటర్ వీరయ్య చౌదరి అంత్య క్రియలకి ప్రభుత్వ హెలికాప్టర్లో రావటం వెనక రహస్యం ఏమిటి అన్నారు. నేరానికి కూడా కులం మతం ఉంటుందన అగ్రకుల నేరస్తులకు పై ఉన్న ప్రేమ దళిత కుల నిందితులపై ప్రభుత్వానికి ఉండదన్నారు. కావున పోలీస్ దాష్టీకానికి మరియు హోం మంత్రి అనిత వ్యాఖ్యలకు నిరసనగా ఈనెల 28వ తేదీన తెనాలిలో జయప్రదం చేయవలసినదిగా దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముద్దే రాజారావు, దళిత బహుజన ఫ్రంట్ నాయకులు దారా బాబురావు, మాల మహానాడు అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవి, తమలపాకుల భాస్కరరావు, నల్లమోతు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎస్ఐ నరసింహారావు

**(షణ్ముఖ వెలుగు, కంభం, జూన్ 21)**

కంభం మండలం జంగంగుంట్ల గ్రామం సమీపంలో శుక్రవారం రాత్రి రోడ్డుప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భార్యభర్తలు ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఓ ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై వస్తున్న భార్యభర్తలకు ఇద్దరికీ గాయాలు అయ్యాయి. విషయం



తెలుసుకున్న కంభం ఎస్ఐ నరసింహారావు తన సిబ్బందితో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన భార్యభర్తలను ఆటోలో కంభం ప్రభుత్వఆసుపత్రి తరలించారు. అనంతరం ట్రాక్టర్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన ఎస్ఐ నరసింహారావును పలువురు ప్రశంశించారు.

## యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

**(షణ్ముఖ వెలుగు, కంభం, జూన్ 21)**

మండలంలోని జంగంగుంట్ల గ్రామంలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎస్ సి ఇ ఆర్ టీ ప్రొఫెసర్ బి.వి. రామకృష్ణ ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థులు మానసికంగా, ఆరోగ్యంగా ఉండాలంటే యోగ ఎంతో ఉపయోగపడుతుందని, రాష్ట్రప్రభుత్వం అందుకు తగినట్లు గా పాఠ్యప్రణాళికలో కొన్ని అంశాలను చేర్చడం జరిగిందని వాటిద్వారా విద్యార్థులలో మానసిక స్థిరత్వం ఏర్పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యోగ అనేది నేడు మాత్రమే కాదు నిరంతరం ప్రాక్టీస్ చేయడం ద్వారా మానసిక ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల పీడీ బషీరు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, సచివాలయం సిబ్బంది తో యోగసనాలు వేయించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో ఐ ఎఫ్ పి ప్యానెల్స్ ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ, మరియు మన ముఖ్యమంత్రి శ్రీ. నారా చంద్రబాబు నాయుడు సందేశాన్ని వివించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాలలోని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, సచివాలయం సిబ్బంది,ఎస్ ఎం సి సభ్యులు గ్రామపెద్దలు పాల్గొన్నారు.





## చంద్రబాబు పిలుపునకు ప్రజల స్పందనతోనే గిన్నిస్ రికార్డ్

### యోగాంధ్ర వేడుకలకు
### భీమిలి నియోజకవర్గ ప్రజల నుంచి విశేష స్పందన
### ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జూన్ 21)**




అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన పిలుపునకు ప్రజల విశేష స్పందనతోనే గిన్నిస్ రికార్డు సాధ్యమైందని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ప్రధానమంత్రి రావడం, ముఖ్యమంత్రి పిలుపునివ్వడం, అందుకు అనుగుణంగా ప్రజా ప్రతిప్రతినిధులు, అధికారుల సమన్వయంతోనే ఊహించిన దానికంటే భారీ స్పందన వచ్చిందన్నారు. విశాఖ తీరంలో 3.01లక్షలమందితో యోగాసనాలకు గిన్నిస్ రికార్డు వచ్చిన సందర్భం గా యోగాంధ్ర కార్యక్రమం భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్‌గా ఉన్న ఆయన మీడియాతో మాట్లాడారు. గిన్నిస్ రికార్డు సాధించడం గొప్ప విషయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు మేరకు మహిళలు, విద్యార్థులు అందరు స్వచ్ఛందంగా వచ్చి పాల్గొని యోగాంధ్రను విజయవంతం చేశారంటూ అందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజు ద్వారా యోగా ప్రాధాన్యతపై రాష్ట్రమంతా చైతన్యం వచ్చిందన్న జీవీ ప్రధానమంత్రి మోదీ ఐక్యరాజ్యసమితిలో 11ఏళ్ల క్రితం ప్రపంచయోగా దినోత్సవానికి ఆమోదం తీసుకు రావడం అందుకు అసలైన నాంది అన్నారు. యోగా ద్వారా ఆరోగ్యం, ఆనందం రెండూ సాధించవచ్చుని, శరీరం, మనస్సు, ఆత్మకు అనుసంధానానికి అదొక ఉత్తమ మార్గమన్నారు. యోగాను జీవితంలో భాగస్వామ్యం చేసు కుంటే లక్ష్యాలను సాధించడానికి ఏకాగ్రత ఉంటుందని తెలిపారు . పతాంజలి మహర్షి 5వేల సంవత్సరాల క్రితం ఇచ్చిన యోగాను ఎంతోమంది మహానుభావులు ముందుకు తీసుకుని వచ్చారన్న జీవీ చంద్రబాబు కృషితో నేడు ఆంధ్రప్రదేశ్ మొత్తం ప్రతి గ్రామగ్రామాన దీనికి ఆచరణలోకి తీసుకు వచ్చే అవకాశం వచ్చిందన్నారు. మంత్రి లోకేష్ చొరవతో ప్రతి స్కూల్‌లో యోగాను ప్రవేశపెట్టడం, ప్రతివారం సాధన చేయించడం చాలా మంచి విషయమని చెప్పారు. దానివల్ల పిల్లలకు ఏకాగ్రత, మానసిక ఆనందం, లక్ష్యాల పట్ల శ్రద్ధ పెరుగుతుందన్నారు.

## బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశంపార్టీ

### గ్రామ టీడీపీ అధ్యక్షుడిగా యేసు రత్నం ఎన్నిక



**(షణ్ముఖ వెలుగు, నూజెండ్ల, జూన్ 21)**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనలతో రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు సూచన మేరకు నూజెండ్ల మండలం తలార్లపల్లి సంస్థాగత ఎన్నికల కార్యక్రమం శనివారం నిర్వహించారు. వినుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళి యాదవ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన దగ్గర నుండి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను ఆర్థికంగా రాజకీయంగా ఎదుగుదలకు ఎంతో ప్రాధాన్య ఇచ్చిన పార్టీ అని అన్నారు. బడుగు బలహీన వర్గాల వారిని ఎంతో మందిని మంత్రులుగా, స్పీకర్లుగా, ఎమ్మెల్యేలుగా అందించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. నూజెండ్ల మండలం తలార్లపల్లి తెలుగుదేశం పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులుగా గుడిపూడి ఏసురత్నం, ఉపాధ్యక్షులుగా పొట్లపల్లి నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మూరబోయిన సీత రామయ్య యాదవ్, ఐటిడిపి అధ్యక్షులు ఒంటేరు నాగార్జున, బూత్ కన్వీనర్‌గా రావులపల్లి గోపి, రైతు అధ్యక్షునిగా ఒంటరి వెంకయ్య, తెలుగు యువతగా కిష్టం నాగరాజు, తెలుగు మహిళగా ఏపూరి ఆదిలక్ష్మి, దాట్లవారిపాలెం బూత్ కన్వీనర్ వెంకట్రావు, గొల్లపాలెం బూత్ కన్వీనర్ శివకోటిరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, డిఎల్‌డిఏ లగడపాటి వెంకట్రావు, మాజీ జెడ్పిటిసి ముందు సుబ్బారావు, నూజెండ్ల జడ్పిటిసి సుబ్బులు రామయ్య, మండల పరిశీలకులుగా అప్పారావు, క్లస్టర్ ఇంచార్జ్ బచ్చు అంజిరెడ్డి, యూనిట్ ఇంచార్జ్ కుంట కోటిరెడ్డి, గంగినేని బాబు, మరిడి సురేష్, నరేష్, మాదాల ఎల్లమంద, ఆళ్ల గురువారెడ్డి, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు ఒంటేరు ఏడుకొండలు, మద్దిరెడ్డి కేశవరెడ్డి, కిష్టం నాగమల్లేశ్వరరావు, కిష్టం బ్రహ్మయ్య, మోతడక వీరాచారి, స్కూల్ చైర్మన్ వంటేరు నాగయ్య, బైలడుగు తులసిరావు, పెనగండ్ల యోగేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ ఎర్రగొర్ల సాంబయ్య, దాట్లవారిపాలెం స్కూల్ చైర్మన్ గడ్డం సామ్‌సోన్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 500 మంది విద్యార్థులతో యోగా





**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జూన్ 21)**

అంతర్జాతీయ 21వ యోగా దినోత్సవం సందర్భంగా కొండపిలోని ఎంపీడీవో ఆఫీసు ఎమ్మార్వో ఆఫీసు అంబేద్కర్ బొమ్మ గురుకుల పాఠశాలలో 500మంది విద్యార్థునులతో యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. యోగా చేయటం వలన మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యంగా ఉంటారని, కొండపి ఎంపీడీవో రామాంజనేయులు తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజు అరగంటైనా యోగ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొండపి మండల అన్ని శాఖల అధికారులు, మండల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రామయ్యకు నివాళులర్పించిన మండవ మురళీకృష్ణ, నామినేని కిరణ్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 21)**



ప్రముఖ జర్నలిస్ట్, ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల అధినేత, కంచర్ల రామయ్య మరణించటం బాధాకరం. ఆంధ్రప్రదేశ్



కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీకృష్ణ, దంత వైద్య నిపుణులు నామినేని కిరణ్ కందుకూరులో రామయ్య పార్థీవ దేహానికి నివాళులర్పించారు. అనంతరం వారి తనయుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌ని వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.

## కంచర్ల కుటుంబాన్ని పరామర్శించిన గునుపూడి





**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 21)**

కందుకూరు పట్టణంలోని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ అధినేత కంచర్ల రామయ్య భౌతిక కాయానికి తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుమారుడు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌ని పరామర్శించి, సానుభూతి తెలియజేశారు.

## ప్రొఫెసర్ చెన్ను మారుతిని సన్మానించిన ఆకుపాటి

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 21)**



రాజస్థాన్‌లోని రాఫెల్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, స్కూల్ ఆఫ్ ఫార్మసీ అధ్యాపకులు, ఫార్మసీ రీసెర్చ్ నందు అపార అనుభవజ్ఞులైన ప్రొఫెసర్ డాక్టర్ చెన్ను మారుతి ప్రసాద్‌రావును పామూరులోని ఎంపిటిసి సభ్యులు ఆకుపాటి వెంకటేష్ నివాసానికి శనివారం వచ్చారు. ఈ సందర్భంగా మారుతి ప్రసాద్‌రావును ఆకుపాటి కుటుంబ సభ్యులు ఘనంగా సత్కరించి ఆయనకు ఆతిథ్యం అందించారు.

షణ్ముఖ వెలుగు
ePaper www.shanmukhavelugu.com


## కంచర్ల రామయ్య భౌతికకాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 21)

ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ అధినేత, ప్రముఖ విద్యాదాత కంచర్ల రామయ్య మృతి పట్ల కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. శనివారం ఉదయం కళాశాల వద్దకు చేరుకున్న ఆయన, రామయ్య భౌతికకాయానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన ఆసుపత్రి నుంచి పూర్తిగా కోలుకుని వస్తారని ఆశించాం. కానీ ఇలా వస్తారని అసలు ఊహించలేదు. ఇది ఒక తీరనిలోటు అన్నారు. విద్యా రంగంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రామయ్య కుమారులు శ్రీనివాస్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ లను పరామర్శించి ధైర్యం చెప్పారు. అలాగే రామయ్య గారి సతీమణిని కలసి ఓదార్చారు. కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తి ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, షేక్ రఫీ వడ్డెళ్ళ రవిచంద్ర, నాదెళ్ల వెంకటరమణయ్య, సోమినేని రవీంద్ర, కొమ్మి ప్రవీణ్, తలతోటి మస్తాన్, ముప్పవరపు వేణు, పసుపులేటి రమణయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## నిత్య యోగ సాధన ఆరోగ్యప్రదాయిని శ్రీ సాయి స్కూల్స్ కరస్పాండెంట్ కేశవరపు వెంకట శేషమ్మ





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 21)

అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా శనివారం ఉలవపాడు శ్రీ సాయి స్కూల్ నందు యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు యోగా సాధనాలలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కెవి శేషమ్మ మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం వల్ల విద్యార్థులకు జ్ఞాపకశక్తి మెరుగై మెథడు చురుగ్గా పనిచేస్తుంది. విద్యార్థుల యొక్క ప్రవర్తనలో మార్పు వస్తుందని చెడు వ్యసనాలు, చెడు తిండ్ల వైపు మనసు వెళ్లకుండా కాపాడుతుందని యోగా సాధన వల్ల స్వీయ క్రమశిక్షణ అలబడుతుందని, సంపూర్ణ ఆరోగ్యానికి ఖర్చులేని మందు యోగ అని తెలిపారు. ప్రిన్సిపల్ మౌనిక మాట్లాడుతూ రోజంతా మొబైల్ స్క్రీన్ ముందు గడిపే యువతకు యోగా ద్వారా స్వీయ ఆత్మ పరిశీలన జరుగుతుంది యువతలో స్థిరత్వం ఓర్పు విలువల పట్ల గౌరవం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విశాఖ యోగాంధ్రాలో భాగం కావడం అదృష్టంగా భావిస్తున్నా

## యోగాంధ్రలో పాల్గొని యోగాసనాలు వేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జూన్ 21)

విశాఖపట్నం సాగర తీరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన యోగాంధ్ర-2025 విజయంలో భాగస్వామ్యం కావడాన్ని అదృష్టంగా భావిస్తున్నానని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. ప్రభుత్వం తమకు బాధ్యతలు అప్పగించిన భీమిలి నియోజకవర్గం నుంచి 72 వేల మందితో అద్భుతఘట్టంలో ఆసనాలు వేయడం ఎప్పటికీ గుర్తుండిపోయే అంశంగా ఆయన తెలిపారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం నిర్వహించిన యోగాంధ్రలో పాలుపంచుకున్న అనంతరం మీడియాలో మాట్లాడారు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. అంతకు ముందు కొన్నిరోజులుగా దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. మరీ ముఖ్యంగా భీమిలి నియోజకవర్గం నుంచి పాల్గొనే యోగా సాధకుల సమీకరణను తెల్లవారుజామున నుంచి సమన్వయం చేశారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో కలిసి ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షిస్తూ జన సమీకరణ చేశారు. దగ్గరుండి యోగా సాధకులను బస్సుల్లో ఎక్కించారు. ఎలాంటి లోటుపాట్లు, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు అధికారులకు సూచనలు సలహాలు ఇచ్చారు.



అంతిమఘట్టంలో ప్రధాని అతిథిగా నిర్వహించిన కార్యక్రమంలో భీమిలి పరిధిలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావుతో కలసి సీ-124 కంపార్ట్ మెంట్ లో యోగాసనాలు వేశారు. ఎటు చూసినా జన సంద్రాన్ని తలపించిన ఈ కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా రాష్ట్రానికి, విశాఖకు మంచి పేరు ప్రఖ్యాతులు రావడంతో పాటు ప్రజల్లో యోగా పట్ల అవగాహన పెరగానికి బాటలు వేస్తుందన్నారు.





## మన్నేటికోటలో ఉపాధి హామీ శ్రామికులచే ఘనంగా 11వ అంతర్జాతీయ యోగాంధ్ర దినోత్సవం






(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 21)

మండల పరిధిలోని మన్నేటికోట అమృత సరోవర్ గుంటవద్ద 11వ అంతర్జాతీయ యోగాంధ్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా శనివారం ఏపీడి బాబురావు ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమంపై ఉపాధి హామీ శ్రామికులకు యోగ గురించి శిక్షణ నియమ నిబంధనలు తెలియజేస్తూ శ్రామికులచే ప్రాణాయామం, ధ్యానం వంటి మొదలైన యోగాసనాలు డెమో రూపంలో వేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజజీవితంలో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా మన ఆరోగ్యాన్ని కాపాడుకునే విషయంలో యోగ సాధన ప్రధానమైనదని, దానివల్ల పొందగలిగే శారీరక మానసిక లాభాల గురించి బాబురావు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ డి బాబురావు, ఏపీవో ఎస్ కే. అబ్దుల్లా, టి ఏ. చెన్నయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసరావు ఉపాధి హామీ శ్రామికులు పాల్గొన్నారు.

## పొదిలి పొగాకు బోర్డులో యోగా దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 21)

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పొదిలి పొగాకు బోర్డులో ఆక్షన్ సూపరింటెండెంట్ గిరి రాజా ఆధ్వర్యంలో సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆక్షన్ మేనేజర్, బోర్డు సిబ్బంది, సీజనల్ సిబ్బంది పాల్గొని యోగ ఆసనాలు వేసారు. యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతుందని ప్రతి ఒక్కరూ జీవన ప్రమాణంలో యోగాని చేర్చుకోవాలని కోరారు.

## జివిఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యోగా దినోత్సవం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 21)

మండల కేంద్రమైన జివిఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ప్రిన్సిపాల్ డాక్టర్ జి లక్ష్మీ సుధారాణి ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు అధ్యాపకుడు వై.సుధాకర బాబు మాట్లాడుతూ గత నెల రోజులుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులమవడం మన అదృష్టమని, విద్యార్థులందరూ యోగా ఆవశ్యకతను గుర్తించి నిరంతరం సాధన చేయాలని తెలిపారు. ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ 'యోగా' వసుధైక కుటుంబ భావనను విశ్వవ్యాప్తం చేస్తుందని, 'యోగా' మనం ప్రపంచ శ్రేయస్సుకి అందించిన బహుమతని, విద్యార్థులందరూ తప్పనిసరిగా దీనిని సాధన చేసి మానసిక, శారీరిక ఆరోగ్యాన్ని పెంపొందించుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరారు. తరువాత జి. లక్ష్మీ శివ కుమార్ అందరిచేత యోగాసనాలు సాధన చేయించారు. ఈకార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.









## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, జూన్ 21)

మద్దిపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాన్ని యంఇఓ రంగయ్య అధ్యక్షతన హాసనాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా యంఇఓ రంగయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో యోగ అనేది నిత్య కృత్యంగా ఉండటం అనేది ఆరోగ్యానికి చాలా ఉపకరిస్తుందని తెలియజేశారు. విద్యార్థి దశ నుండి పిల్లలందరూ ప్రతిరోజు యోగాసనాలు వేయడం ద్వారా శరీరాన్ని ఆరోగ్యకరంగా, దృడంగా ఉంచుకోవచ్చని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ బి హెచ్ అల్లూరుయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల చేత యోగాసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు , సిబ్బంది పాల్గొన్నారు.

## కంచర్ల రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన టిడిపి రాష్ట్ర పరిశీలకులు శాసనాల





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 21)

ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు, సీనియర్ జర్నలిస్టు, జిల్లా ప్రజలకు సుపరిచితులు స్వర్గీయ కంచర్ల రామయ్య పార్థివ దేహాన్ని టిడిపి రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం శనివారం ఉదయం సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. తండ్రి మరణంతో బాధాతప్త హృదయంతో ఉన్న రామయ్య కుమారులు విజయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ శ్రీకాంత్ లను శాసనాల పరామర్శి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా శాసనాల వీరబ్రహ్మం మాట్లాడుతూ కంచర్ల రామయ్య గారితో నాలుగున్నర దశాబ్దాలుగా వ్యక్తి గతంగా తనకు పరిచయం వుందని, నాడు ఈనాడు జిల్లా విలేకరిగా ప్రజా సమస్యలను వెలికి తీయడం లోనూ,అలాగే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించడంలోను ఆయన పాత్ర ప్రశంసనీయమని అన్నారు. పేద విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల ను స్థాపించి విద్యా రంగాన్ని అభివృద్ధికి కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అనేక సంవత్సరాలుగా రామయ్య ఆధ్వర్యంలో ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల శిక్షణ శిబిరాలను కేంద్రంగా ఉండడం అరుదైన విషయం అని అన్నారు. రామయ్య లేని లోటు ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలకు తీరని లోటని, పార్టీలకు, వర్గాలకు రహితంగా అందరూ ఆప్యాయతతో ప్రేమించే గొప్ప వ్యక్తి అని టిడిపి రాష్ట్ర పరిశీలకులు శాసనాలు వీరబ్రహ్మం అన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## మధ్యాహ్న భోజన పథకం పరిశీలించిన ఎంఈఓలు



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జూన్ 21)
మండలంలోని ముప్పవరం హై స్కూల్‌లోని మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం ఎంఈఓ1 సురేఖ, ఎంఈఓ2 రామారావు లు కలిసి తనిఖీ చేశారు. పిల్లలకి స్వయంగా వడ్డించిన ఎంఈఓ విద్యార్థిని, విద్యార్థులతో కలిసి భోజనం తిని సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంఈఓ రామారావు అనంతరం విద్యార్థులని మెనూ ప్రకారం భోజనం అందుతుందా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. హై స్కూల్ ప్రాంగణంలో దాతల సహకారంతో నిర్మిస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్‌ను పరిశీలించారు. ఎంఈఓ రామారావు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించి హై స్కూల్‌కి మంచి పేరు తీసుకురావాలని ఎంఈఓ సూచించారు.

## యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల




(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, జూన్ 21)
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాకర్లలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీవీ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని పాఠశాల పిడి ఆర్ రమేష్ బాబు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీవీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో యోగ అనేది నిత్య కృత్యంగా ఉండటం అనేది ఆరోగ్యానికి చాలా ఉపకరిస్తుందని తెలియజేశారు. విద్యార్థి దశ నుండి పిల్లలందరూ ప్రతిరోజు యోగాసనాలు వేయడం ద్వారా శరీరాన్ని ఆరోగ్యకరంగా, దృఢంగా ఉంచుకోవచ్చని తెలియజేశారు. పాఠశాల పీడి రమేష్ బాబు విద్యార్థుల చేత యోగాసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కాకర్ల గ్రామ సచివాలయం సిబ్బంది అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## శాఖా గ్రంథాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 21)
ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో 11వ, అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం గ్రంథాలయ ఆవరణలో విద్యార్థులతో యోగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాలకుడు డి.కోటేశ్వరరావు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగా శారీరక, మానసిక ధృడత్వానికి ఎంతో దోహదం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 21)
యోగా శారీరక,మానసిక ధృడత్వానికి ఎంతో దోహదం చేస్తుందని ఎన్‌సిసి 34వ బెటాలియన్ లెఫ్ట్ నెంట్ కల్నల్ మోహన్ వి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒంగోలులోని ఎన్‌సిసి 34వ బెటాలియన్ ఆధ్వర్యంలో ఎస్ఎస్ఎన్ కాలేజీ సంతనూతలపాడులోని ఆర్‌జియుకెటి విశ్వవిద్యాలయ క్యాంపస్ లో వెయ్యి మంది విద్యార్థులతో యోగా సాధన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జియుకెటి విద్యార్థులతో పాటు పట్టణంలోని వివిధ కళాశాల్లోని ఎన్‌సిసి విద్యార్థులు కూడా పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలనతో యోగా దినోత్సవ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు యోగా ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలు సాధన చేశారు. ఈ సందర్భంగా ఎన్‌సిసి 34వ బెటాలియన్ లెఫ్ట్ నెంట్ కల్నల్ మోహన్.వి మాట్లాడుతూ,

యోగాను అందరూ సాధన చేయాలన్నారు. గత నెల రోజులుగా యోగాకు సంబంధించి వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. వివిధ ప్రాంతాల్లో మెక్కలు నాటం, యోగా పోటీలు నిర్వహించడం వంటి పలు కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఒంగోలుతో పాటు 34వ ఎన్‌సిసి బెటాలియన్ ఆధ్వర్యంలో కంభం, మార్కాపురం, గిద్దలూరుల్లోని కళాశాల్లలో విద్యార్థులతో యోగా సాధన చేయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆర్‌జియుకెటి, యోగా శిక్షకుడు పగడాల చంద్రశేఖర్ మాట్లాడుతూ, యోగా సాధన వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా విద్యార్థులు యోగా సాధన వల్ల బుద్ధి వికసిస్తుందన్నారు. మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. తమ కళాశాల విద్యార్థులు ప్రతి రోజూ యోగా సాధన చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన యోగాసనాలు ఎంతో ఆకట్టుకున్నాయి.





## అలాగాయపాలెంలో యోగా డే





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 21)
మండల పరిధిలోని కరేడు పంచాయితీ అలాగాయపాలెం సచివాలయం (3)లో శనివారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు 11వ అంతర్జాతీయ యోగ డే కార్యక్రమాన్ని గ్రామ టిడిపి నాయకుల ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన గ్రామస్తులందరికీ అల్పాహారం విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లైసెన్స్ లేని మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దు








(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 21)
ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఈ శనివారం ఒంగోలు నగరంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న మైనర్ బాలురలను పట్టుకొని ఆ వాహనాలను ట్రాఫిక్ స్టేషన్‌కి తరలించారు. అనంతరం వాహనాలకు సంబంధించిన బాలురులకు, బాలుర తల్లిదండ్రులకు ట్రాఫిక్ సిఐ పాండురంగారావు కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగింది, కౌన్సిలింగ్‌లో సిఐ మాట్లాడుతూ మైనర్లు నడుపుతున్న 35 వాహనాలను పట్టుకున్నట్టు తెలిపారు. లైసెన్సు లేని మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, తల్లిదండ్రులకు సూచించారు అలాగే త్రాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని, ట్రాఫిక్ రూల్స్ ని పాటించాలని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, వాహనాలకు సంబంధించిన పత్రాలను దగ్గర ఉంచుకోవాలని అవి లేనిచో పట్టుకున్న ఎడల కోర్టులో హాజరు పరుస్తాము, చలానా పెండింగ్ ఉంటే అవి కూడా క్లియరెన్స్ చేసుకోవాలని సీఐ పాండురంగారావు తెలిపారు, ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కోటయ్య, మాల్యాద్రి, హుస్సేన్, తిరుపతి రెడ్డి, తదితర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగాడే కస్పాండెంట్ కె వి వర్గీస్



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 21)
మండల కేంద్రమైన ఉలవపాడు సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు కరస్పాండెంట్ కె.వి వర్గీస్ ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా డే దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉదయం 6:30 నుంచి 8: 30 గంటల వరకు విద్యార్థులచే యోగ సాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో యోగ అనేది నిత్య కృత్యంగా ఉండటం అనేది ఆరోగ్యానికి చాలా ఉపకరిస్తుందని ఆయన తెలియజేశారు. విద్యార్థి దశ నుండి పిల్లలందరూ యోగాసనాలు వేయడం ద్వారా శరీరాన్ని దృఢంగా ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కె వి వర్గీస్, ప్రిన్సిపాల్ కె.వి షినా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## బాపట్ల ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జూన్ 21)
అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా బాపట్ల ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ ఆధ్వర్యంలో యోగ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వజ్రాసనం, పద్మాసనం, వృక్షాసనం, ఆసనములను చేయించడం జరిగినది. నిత్యము యోగ చేయటం వలన మానసిక, శారీరక రుగ్మతల నుండి ఉపశమనం కలుగును. బిపి షుగరు కంట్రోల్ లోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమాలకు ట్రాఫిక్ సిబ్బంది డి పి టి ఓ ఆఫీస్ సిబ్బంది, డిఎం ఆఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది అందరూ పాల్గొన్నారు. ప్రతి మూడవ శనివారము స్వచ్ఛ ఆంధ్ర సందర్భంగా సిబ్బంది అందరూ పాల్గొని పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వినియోగ నిషిద్ధముపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మొక్కలను నాటి కార్యక్రమన్ని ముగించినట్లు బాపట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ తెలిపారు.

## పాఠశాలలకు విద్యా ఉపకరణాల బహుకరణ

(షణ్ముఖ వెలుగు, కంభం, జూన్ 21)
పట్టణంలోని పలు పాఠశాలలకు ఎన్ఆర్ఐ షేక్ జిలాని రూ.30 వేల రూపాయల విలువైన రాత పుస్తకాలు,పెన్నులు, పెన్సిళ్ళు, రబ్బర్లు తదితర విద్యా ఉపకరణాలను పంపిణీ చేశారు. శనివారం స్థానిక అర్బన్ కాలనీ ఉర్దూ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అర్ధవీడు, బేస్తవారిపేట మండలాల ఎంఈవో,కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ, దాతలు సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని, సమాజానికి జిలానీ లాంటి దాతల సహకారం ఎంతైనా అవసరమని అన్నారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రసూల్ బేగ్, రంగా స్ట్రీట్, నాయక్ స్ట్రీట్, పార్క్ వీధి, చౌక్ సెంటర్, ఎంఎస్ఎన్ కందులపురం తదితర పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు దాత ఎన్ఆర్ఐ జిలాని విద్యా సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్లు,సభ్యులు, సయ్యద్ అబ్దుల్ జలీల్, గౌస్ ఖాన్, ఎం.నూర్ అహ్మద్ బేగ్ , అస్లాం బేగ్, తదితరులు పాల్గొన్నారు.






## బ్యాంకు అధికారులతో సమావేశం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 21)
ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ వి.సూర్యనారాయణ, వారి సిబ్బంది సైబర్ నేరాల నివారణ, గుర్తించడం కోసం ఒంగోలులోని అన్ని బ్యాంక్ అధికారులతో శనివారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగదు లావాదేవీలకు సంబంధించి జరిగే ఆర్థిక నేరాలు, సైబర్ నేరాలు ముఖ్యంగా ప్రజల అత్యాశ, భయాందోనలను ఆసరాగా చేసుకొని ఫేక్ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్, ఈ-మెయిల్, వాట్సప్‌ల ద్వారా వచ్చే ఫేక్ లింక్స్, ఫేక్ లోన్ యాప్స్, డిజిటల్ అరెస్ట్, ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ బ్యాంక్ పాలసీ, బ్యాంకు రివార్డ్స్ మరియు ఇతర స్కామ్ ల గురించి బ్యాంక్ అధికారులకు ఐటీ కోర్ సీఐ అవగాహన కల్పించి వాటి నివారణకు బ్యాంకులు తీసుకోవాల్సిన చర్యల గురించి వారికి వివరించారు.

## కంచర్ల రామయ్య అంత్యక్రియల్లో ఎమ్మెల్యే ఇంటూరి







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 21)
ప్రముఖ విద్యావేత్త, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ అధినేత, పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తండ్రి డాక్టర్ కంచర్ల రామయ్య అంత్యక్రియలు శనివారం సాయంత్రం జరగగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య హాజరయ్యారు. కంచర్ల రామయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 21)
ఒంగోలు నగరంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద సీఎంఆర్ఎఫ్ ద్వారా ఒంగోలు నియోజకవర్గం లోని 32 మంది లబ్ధిదారులకు రూ.22,76,000 చెక్కులను లబ్ధిదారులకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పంపిణీ చేశారు.

# యోగాతో మానసికంగా ధృడంగా ఉంటాం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 21)
యోగా అనేది కేవలం శరీర ఆరోగ్యానికి కాదని మానసికంగా కూడా ఎంతో ధృఢంగా ఉంటారని మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి టి. రాజ్యలక్ష్మి అన్నారు. ఒంగోలు పట్టణంలోని జిల్లా న్యాయస్థానంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తులు టి రాజా వెంకటాద్రి ఏ పూర్ణిమ పి లలిత ప్రిన్సిపల్ సీనియర్ న్యాయమూర్తి ఎస్ హేమలత, జూనియర్ సివిల్ న్యాయమూర్తులు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బొడ్డు భాస్కరరావు, పరిపాలన అధికారి ప్రసన్నకుమారి సూపర్నెంట్ చాకిరి సుధాకర్, సీనియర్ న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మన దేశానికి సంబంధించిన యోగాను ప్రపంచం గుర్తించిందని ఆ సందర్భంగానే అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నామని యోగ అభ్యాసం వలన మానసికంగాను , శారీరకంగానూ ధృఢంగా ఉంటామని అన్నారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏడవ అదనపు జిల్లా న్యాయమూర్తి టి రాజా వెంకటాద్రి మాట్లాడుతూ యోగా , సూర్య ఆసనాల వలన మన దేశం ప్రపంచ గుర్తింపు పొందిన మనం పూర్తిస్థాయిలో ఆచరించాల్సిన అవసరం ఉందని అన్నారు.

# 25, 26 తేదీల్లో ఏపియుడబ్ల్యుజె రాష్ట్ర మహాసభలు

### యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 21)
ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర 36వ మహాసభలను జూన్ 25, 26 తేదీలలో ఒంగోలులో నిర్వహిస్తున్నట్లు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు తెలియజేశారు, ఒంగోలులోని సిపిఐ కార్యాలయం నందు జరిగిన మీడియా సమావేశంలో ఆయన సమావేశ వివరాలను వెల్లడించారు, 24వ తేదీన ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఒంగోలులోని ఎన్టీఆర్ కళాక్షేత్రం నందు సామాజిక మాధ్యమాలపై సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు, 25,26 తేదీలలో వ్యవసాయ మార్కెట్ వద్ద గల విష్ణు ప్రియ కన్వెన్షన్ నందు యూనియన్ రాష్ట్ర 36వ మహాసభలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు, రాష్ట్రస్థాయిలో జరిగే ఈ మహాసభలకు మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి జర్నలిస్టు ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగే మహాసభలలో జర్నలిస్ట్ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణ, దాసరి కనకయ్య, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ ఇఫ్తేకర్ భాషా, ఏబీఎన్ వెంకట్రావు, కాశీరావు, మారెళ్ళ మురళి, విస్స శ్రీను, కోటిరెడ్డి, రాజా, తదితరులు పాల్గొన్నారు.

# యోగా చేయండి..... ఆరోగ్యాన్ని కాపాడుకోండి





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 21)
మార్కాపురం పట్టణంాలో సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మార్కాపురం పట్టణంలోని నాయుడు బజార్‌లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సామూహిక యోగలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, కమీషనర్ నారాయణరావు, తహశీల్దార్ చిరంజీవి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకట్ రెడ్డి, మాజీ చైర్మన్ వక్కలగడ్డ మల్లిఖార్జున, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వీరేపల్లి ఏపీ మోడల్ స్కూల్లో పోస్టులకు దరఖాస్తులు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 21)
మండలంలోని వీరేపల్లి ఏపీ మోడల్ స్కూల్ నందు బాలికల హాస్టల్ ఏర్పాటు చేస్తున్నారు. హాస్టల్ నిర్వహణకు తాత్కాలిక ప్రాతపదికిన ఒక వార్డెన్, ఒక ఇన్‌స్పెక్టర్ ,ఇద్దరు వంట పని వారు వారి సహాయకులు ఒకరు, వాచ్‌మెన్ పోస్టులకు దరఖాస్తులు 21.06.2025 నుంచి 24. 06. 2025 మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు మండల విద్యాశాఖాధికారి కార్యాలయము నందు స్వీకరించబడుతుందన్నారు. ఈ పోస్టులకు కేవలం మహిళలు మాత్రమే అర్హులన్నారు. ఇతర వివరాలకు మండల విద్యాశాఖాధికారి కార్యాలయమును సంప్రదించాలన్నారు.

# యోగాతో ఆరోగ్య ప్రయోజనాలు

## ఉపాధిహామీ కూలీలతో యోగాసనాలు వేసిన ఏపీఓ

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జూన్ 21)
యోగాతో ఆరోగ్య ప్రయోజనాలెన్నో ఉన్నాయని ఏపీవో పల్లెపోగు మోషే తెలిపారు. శనివారం పదకొండవ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పుల్లలచెరువు మండలంలో యోగాంధ్ర నిర్వహించారు. మండలంలోని ఉపాధి కూలీలు మరియు సిబ్బందితో సూర్య నమస్కారాలు, యోగాసనాలు, ప్రాణాయామం కూలీలతో యోగాసనాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ యోగాను అలవాటు చేసుకోవాలన్నారు. ప్రతి రోజు దినచర్యల్లో అదొక భాగం కావాలని తెలిపారు. యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, రోగనిరోధక వ్యవస్థ బలపడుతుందని చెప్పారు. యోగాపై ప్రజలకు అవగాహన కల్పించారు, ప్రతి ఒక్కరూ ఉదయాన్నే యోగ, వాకింగ్, వ్యాయామాలు చేయడం ఆరోగ్యానికి ఎంతో మేలు అని తెలియజేశారు. యోగాసనాలు చేయడం వలన కూలీలు మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది పుల్లలచెరువు పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ మేడికొండ మల్లికార్జున, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటరమణ, ఉపాధి హామీ శ్రామికులు (కూలీలు) పాల్గొన్నారు.








# ఐటిఐ రెండో విడత ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులకు ఆహ్వానం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 21)
2025-26వ సంవత్సరానికి ప్రకాశం జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు ఐ.టి.ఐ.లలో రెండో విడత ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చునని ప్రకాశం జిల్లా కన్వీనర్ , ప్రభుత్వ బాలురు ఐ.టి.ఐ. ప్రధానాచార్యులు సిహెచ్.యస్.వి.ప్రసాద్ బాబు నేడు ఒక ప్రకటనలో తెలియజేశారు. అర్హులైన అభ్యర్థులు ఐటీఐ. ఏపీ.జీవోవి.ఇన్ అను వెబ్సైట్ ద్వారా తమ దరఖాస్తులను తేది. 15-07-2025 లోపు నమోదు చేసుకోవాలని, నమోదుకు సంబంధించిన పత్రాలను ప్రింట్ తీసుకోవాలని , జిల్లాలోని ఒకటి కంటే ఎక్కువ ఐ.టి.ఐ.లను కూడా ఎంపిక చేసుకోవచ్చునని తెలిపారు. ముఖ్యంగా దరఖాస్తు చేసిన వారు దరఖాస్తు ప్రింటు కాపీని, ఒరిజినల్ సర్టిఫికేట్లను తీసుకొని ఖచ్చితంగా తేది. 17-07-2025 లోగా వెరిఫికేషన్ చేయించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఐటిఐల యందు తేది. 21-07-2025 , 22-07-2025 లలో అలాగే ప్రైవేట్ ఐటిఐల యందు తేది. 23-07-2025 నుండి 25-07-2025. పూర్తి వివరాలకు 9492277552 ను కార్యాలయ పని వేళలలో సంప్రదించగలరని తెలిపారు.

## రైతులు ఈకేవైసీ చేయించుకోవాలి



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జూన్ 21)
అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకానికి సంబంధించి కొండపి మండలానికి నిన్నటి వరకు 5875 రైతు సోదరులను లబ్ధిదారులుగా గుర్తించడం జరిగింది.ప్రభుత్వం వారు ఈ రోజు కొత్తగా ఇనామ్ భూములకు , అసైన్మెంట్ భూములకు గల రైతు సోదరులను 596 మంది కొత్తగా ఈ పథకానికి లబ్ధిదారులుగా గుర్తించడం జరిగింది. కొండపి మండల పరిధిలో మొత్తం 6471 మంది రైతు సోదరులను లబ్ధిదారులుగా గుర్తించడం జరిగింది. ఇందులో 39 మంది రైతులకు మాత్రమే ఈకేవైసీ పెండింగ్ ఉన్నవి. కావున పెండింగ్ ఉన్న రైతులు మీ పరిధిలో గల రైతు సేవ కేంద్రాలకు వెళ్లి ఈ కేవైసీ పూర్తి చేసుకోవాల్సిందిగా తెలిపారు. లబ్ధిదారుల జాబితాను రైతు సేవా కేంద్రాలలో పొందుపరిచారు.

## హనుమంతునిపాడు ఉన్నత పాఠశాలలో యోగా





(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జూన్ 21)
అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా హనుమంతునిపాడు ఉన్నత పాఠశాలలో ఎంపీడీఓ, ఎంఈవో, హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు వివిధ శాఖల అధికారులు, తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తాతిరెడ్డి పిచ్చిరెడ్డి, ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, మండల ప్రధానకార్యదర్శి ఎం నరసయ్య, చీకటి వెంకటసుబ్బయ్య, కత్తి తిరుపాలు, శేషయ్య, వెంకటేశ్వర్లు, గంటా హరనాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొని యోగా చేశారు.